వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 26, డిసెంబర్ 2022 | 16 పేజీలు




## క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయం



జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

## ఇక పల్లె ప్రకృతివనాల నిర్వహణ బాధ్యత

# కార్యదర్శులదే

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

రాష్ట్రంలో 19,472 పల్లె ప్రకృతి వనాలు

ప్రభాతవార్తప్రతినిధి, వరంగల్ : గ్రామపంచాయతీ కార్యదర్శులకు పల్లె ప్రకృతివనాల నిర్వహణ బాధ్యతను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన యాప్‌ను ఏర్పాటు చేసింది. పల్లె ప్రకృతి వనాల వివరాలను యాప్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు ఈ యాప్‌ను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎక్కడి నుండైనా ఆన్‌లైన్ ద్వారా పిపివి వివరాలను తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఒక్కొక్క పల్లె ప్రకృతి వనంలో ఐదు రకాల ఫొటోలు తీసి సదరు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శులు యాప్‌ను పర్యవేక్షిస్తూ పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు.

పల్లె సీమలను పచ్చదనంతో నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఏడు విడతలుగా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిగావించి గ్రామాల్లో పచ్చదనాన్ని నింపింది. నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టి హరితహారం ప్రారంభం నాటికి మొక్కలను సిద్ధం చేసి ప్రతి ఏటా జూలై, ఆగష్టు మాసాల్లో మొక్కలను నాటుతూ అడవుల శాతాన్ని పెంచేందుకు కృషి

2 లో..







వివరాలు లోపలి పేజీల్లో

## క్రికెట్ కోచ్ లాస్యను అభినందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



16లో...



9లో...

## నియోజకవర్గ అభివృద్ధికి

# రూ.60 కోట్లు విడుదల

### ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

## ఘనంగా

## మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి



కారు పార్టీలో కలహాల కాపురం

ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలో మొదలైన వర్గపోరు

కార్యకర్తల్లో అయోమయం




## కారు పార్టీలో..

# వర్గపోరు

8లో...

## ఇక పల్లె ప్రకృతి వనాల నిర్వహణ బాధ్యత కార్యదర్శులదే

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తుంది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 2020వ సంవత్సరంలో పల్లె ప్రకృతి వనాలను ప్రారంభించింది. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 19472 గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను ప్రారంభించింది. వీటిల్లో ఆవాస గ్రామాలు కూడా ఉన్నాయి. వివిధ రకాల మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుం టుంది. గత రెండేళ్లుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆద్వర్యంలో పల్లె ప్రకృతి వనాలను నిర్వహిస్తున్నారు. పర్యవేక్షణ చేస్తు_న్నారు. ఉపాధి సిబ్బందే మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామపంచాయితీల కార్యదర్శులకు పల్లె ప్రకృతి వనాల నిర్వహణ భాద్యతను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన యాప్‌ను ఏర్పాటు చేసింది. పల్లె ప్రకృతి వనాల వివరాలను యాప్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు ఈ యాప్‌ను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎక్కడి నుండైనా ఆన్‌లైన్ ద్వారా పిపివి వివరాలను తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఒక్కొక్క పల్లె ప్రకృతి వనంలో ఐదు రకాల ఫోటోలు తీసి సదరు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పంచాయితీ కార్యదర్శులు యాప్‌ను పర్యవేక్షిస్తూ పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇప్పటి వరకు ఈజీఎస్ సిబ్బంది పిపివిలను పర్యవేక్షించగా ప్రస్తుతం పూర్తిగా గ్రామపంచాయితీల పరిధిలోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ స్థలాల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కొన్ని చోట్ల అర ఎకరం స్థలంలో, మరికొన్ని చోట్ల ఎకరం స్థలంలో ఈ వనాలను ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధిశాఖ ఆదేశించడంతో అందుకు అనుగుణంగా ఈజీఎస్ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకున్నారు. కొన్ని గ్రామాల్లోని పిపివిలలో 2-3 వేల మొక్కలు, మరికొన్ని గ్రామాల్లో 4-5 వేల వరకు మొక్కలను పెంచేలా నిర్ణయించారు. గ్రామీణాభివృద్ధిశాఖ ఆదేశాల మేరకు వాచర్‌లను నియమించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ వనాల పెంపకానికి ప్రభుత ్వం రూ.116 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రకృతి వనాలు చిట్టడవిగా ఉండాలి. పండ్లతో పాటు నీడనిచ్చే మొక్కలను కూడా పెంచారు. పంచాయితీరాజ్ నిధులతో పిపివిల చుట్టూ కంచె ఏర్పాటు చేశారుజ వనాల ముందు ద్వారం, పేరుతో ఉన్న ఫలకం ఏర్పాటు చేశారు. నడకకు ప్రత్యేక దారి ఏర్పాటు చేశారు. ఎత్తుగా పెరిగే చెట్లతో పాటు పండ్లు, పూల, ఔషద మొక్కలు, ఉసిరి, నేరేడు, సీమ చింత, కరివేపాకు, జామ తదితర మొక్కలను నాటి పెంచుతున్నారు. ప్రస్తుతం వీటి నిర్వహణ బాద్యత గ్రామపంచాయితీల కార్యదర్శులకు అప్పగించడంతో ఎంత మేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాలి. ఒక్కొక్క మండలంలో మెగా పల్లె ప్రకృతి వనాన్ని 10 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసి మొక్కలను నాటి పెంచుతున్నారు. అవి కూడా పంచాయితీ కార్యదర్శులే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఎన్నో పనులలో తలమునకలవుతున్న పంచాయితీ కార్యదర్శులకు మరో భారం పడింది.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎడవల్లి



**పాల్వంచ, డిసెంబర్ 25 - ప్రభాతవార్త:**
తోగ్గూడెం ఆర్ఎంసీ చర్చిలో జరిగిన ప్రత్యేక క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. యేసు మార్గమును ప్రతీ ఒక్కరూ అనుసరించాలని అన్నారు. క్రిస్మస్ అనేది ప్రాథమికంగా అవతార భావన యొక్క వేడుక అని, యేసు అనగా రక్షకుడని అన్నారు. ఈ సందర్భంగా ఎడవల్లిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ, కొండం వెంకన్న గౌడ్, లాల్‌సింగ్, షఫీ, జ్యోతి, ఏసోబు, రాంమూర్తి, సీతారాములు పాల్గొన్నారు.

## కులాల మధ్య గర్షణ సృష్టించే 'కత్తి" పై చర్యలు తీసుకోవాలి

**-గాయత్రి బ్రహ్మణ సేవా సంఘం**

**భద్రాచలం ప్రభాతవార్త:**
సోషల్ మీడియా సాక్షిగా బ్రహ్మణలను అవమానపరుస్తు అసభ్య పదజాలంతో దుసించిన కత్తి పద్మరావుపై చర్యలు తీసుకోవాలని గాయత్రి బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నుండి ఆదివారం ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం సాకేతపూరి బ్రహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూరోహితుల సమవేశంలో సంఘం అధ్యక్షులు మోహన్ శర్మ



మాట్లాడుతూ.. విదేశియుల ధన వ్యాముహంతో వాళ్ళకి తొత్తులుగా బ్రతుకుతూ, పరబాషయుల మన్నలు పొందాడం కొరకు సామాజంలో కూలాల మధ్య ఘర్షణలకు దారితీసే విధంగా వ్యాఖలు చేస్తూ ప్రశాంత వాతవరణన్ని కలూషితం చేస్తున్న కత్తి పద్మా రావుపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా బ్రహ్మణ సంఘంలు ఉద్యమానికి సిద్ధమవుతు న్నాట్లు సాకేతపూరి గాయత్రి బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వెల్ది మోహన శర్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కత్తి పద్మారావు తక్షణమే బ్రహ్మణల పై చేసిన ఆరోపణలను ఉపసంహారించుకుని, యావత్ బ్రహ్మణ జాతికి క్షమాపణ చేప్పలాని లేని పక్షంలో పెద్ద ఎత్తున బ్రహ్మణ సంఘుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఘంటసాల వెంకటేశ్వరరావు సినీ జీవిత చరిత్ర గ్రంధావిష్కరణ



**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**
గాన గంధర్వుడు అమర గాయకుడు ఘంట సాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర గ్రంధం ఆవిష్కరణ కార్యక్రమం రిటైర్మెంట్ ఫంక్షన్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వరరావు గురించి వేనోళ్ళ పొగిడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన తాళ్ళూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ.. వారు పాడిన గీత, పుష్ప విలాపం గురించి వివరించారు. ఘంటసాల కుటుంబం తరుపున ఆదిశేషు చెన్నై నుండి వచ్చి వారి జీవిత చరిత్ర విషయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటాచలం మాట్లాడుతూ.. వారి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అతిధిలుగా డాక్టర్ గోళ్ళ భూపతిరావు, చందు, మాల్యాశ్రీ, కిరణ్‌కుమార్, భూషణరావు, రామం, నిరంజన్ హాజరయ్యారు. ఈ కర్యాక్రమంలో తిరుమలరావు, లలిత, శ్రీనివాస్‌రావు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ర్త్రాష మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసారెడ్డి**



**భద్రాచలం ప్రభాతవార్త:**
ఈనెల 29వ తారీకు నుండి ఖమ్మం పట్టణంలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ. నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ, కొత్త కాలనీ నివాస ప్రాంతాల్లో నిర్వహించిన జర్లబాడి సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపికి బుద్ధి చెప్పాలంటే ఒక కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు. భవిష్యత్తులో బిజెపిని గద్దతించేందుకు మతోన్మాద వ్యతిరేక శక్తులతో కలిపి పోరాటలు నిర్వహిస్తామని అన్నారు. ఈనెల 29వ తేదిన ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మికుల బహిరంగ సభతో సిపిఎం శ్రేణులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ బాడీ సమావేశంలో పట్టణ కార్యదర్శి పట్టణ కార్యదర్శి కుమార్, శాఖ కార్యదర్శులు పుణ్యవతి, గణపతమ్మ, చెన్నూరు వెంకటరమణ, సతీష్‌బాబు, జానకమ్మ, మంగతాయారు, రాణి, సూరమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నరసింహావతారము

**-వరాహావతారములో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు**



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశి అధ్య యనోత్స వాలను పుం స్కరి ంచుకుని దశవతారాలలో భాగంగా మూడవ అవతారమైన వరాహావతారములో ఆదివారం భక్తులకు దర్శన మిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ వరాహావతారములో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. వరాహావతారములో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. సాయంత్రం తిరువీధి సేవ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని, కోలాట నృత్యాలు నిర్వహించారు. సోమవారం స్వామి వారు నరసింహావతారములో భక్తులకు దర్శనవి ఎవ్వనున్నారు.

## క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయం

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 25 - ప్రభాతవార్త:**
యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని క్రైస్తవు లకు పండుగ శుభాకాంక్షలు తెలి పారు. సర్వమతాలు మంచినే బోది స్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెల కొల్పడం మానవ సంబంధాలను మెరుగు పర్చడమేనన్నారు. ఈ కార్యక్రమం లో సాబీర్‌పాషా, జమల య్యా, వీరస్వామి, వెంక టేశ్వర్లు, బోయిన విజయకుమార్, నాగ య్యా, అజీజ్, రూపేష్‌లు పాల్గొన్నారు.



## 25న సామాజిక విప్లవ దినోత్సవం

**భద్రాచలం ప్రభాతవార్త:**
స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఆదివారం స్వయం గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో మను స్మృతి దహన కార్యక్రమం మహాజన సోషలిస్ట్ పార్టీ భద్రా చలం నియోజవర్గం కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యమ నాయకులు, ప్రముఖ హేతువాదులు, డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ ఈటె ఉదయ, దళిత సంపమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ద పిచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న బ్రహ్మణ వర్గాల ఆధిపత్యానికి కారణమైన శూద్ర, అతిసూద్రకులాలను, వేవాలయాలకు, పాఠశాలలకు, చెరువులలో నీళ్ల భాగస్వామ్యాన్ని, వర్ణాశ్రమ ధర్మం, కర్మ సిద్ధాంతం, మహిళలపై పురుషాది పత్యం, వంటి అన్ని సామాజిక వివక్షలను నిషేదించిన మనుధర్మశాస్త్ర ప్రతిని తగుల పెట్టారని అన్నారు. కార్యక్రమంలో మహా జన సోషలిస్టు పార్టీ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, నాయకులు కోట ప్రభాకర్, స్వయం గౌరవ ఉద్యమ నాయకులు బన్నీ, భారతి, మన భారతి, అంబే ద్కర్, అలవాల ప్రభాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ పాలన

నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక జడ్పీటిసి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ చింతపట్ల సురేష్ అధ్యక్షతన పదిలక్షల రూపాయల వ్యయంతో మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని దీనికి నిదర్శనమే అన్ని గ్రామాలలో రోడ్లు ఏర్పాటు చేయడం అన్నారు. అనంతరం ఆమె పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ సంధ్యరాజ్‌కుమార్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమన్న, నాయకులు గండె శ్రీనివాస్‌గుప్తా, మామిండ్ల మోహన్‌రెడ్డి, విడియాల ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



# పరిహారం ఇచ్చేవరకు కన్వేయర్ బెల్టుపనులు సాగనివ్వం

**-కన్వేయర్ బెల్ట్‌లో భూములు కోల్పోయిన పరిహారం రాలేదు -పిఎన్‌లో పేర్లు రాలేదని తెలిపిన పట్టించుకోని అధికారులు -న్యాయం చేయాలని గిరిజన రైతుల వేడుకోలు**



మల్హర్‌రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

కన్వేయర్ బెల్ట్ నిర్మాణంలో కోల్పోయిన తమ భూమికి పరిహారం ఇచ్చేంత వరకు కన్వేయర్ బెల్ట్ పనులు సాగనివ్వమని కన్వేయర్ బెల్ట్ పనులు తీవ్రంగా అడ్డుకుంటామని కాపురం గ్రామ ఆదివాసీ భూనిర్వాసితులు శీలం లలిత, శీలం లక్ష్మయ్య, శీలం లక్ష్మీ, శీలం రమేష్ హెచ్చరించారు. రెవెన్యూ, జెన్‌కో అధికారులు మోకాపై పరిశీలించి అనర్హులు కాజేసినా పరిహారాన్ని రికవరీ చేసి అర్హులైన తమకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని లేదంటే బెల్టు నిర్మాణం పనులకు తీవ్రంగా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ టిపి నేత



భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్, బేతస్థ, సిఆర్ నగర్ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ పాల్గొని ఫాస్టర్స్‌తో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఫాస్టర్లు రాజ్‌కుమార్, రాజవీరు, శాంతికుమార్, థామస్, సంపత్, రమేష్, స్టీఫెన్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని గిర్ని బావి కాకతీయ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు రామకృష్ణను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గుండెబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా గైని భాస్కర్, పోగాకు దేవేందర్, చిరంజీవి, బీరబోయిన సుమన్‌లను ఎన్నుకున్నారు.

## కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ పరిశోధకుడు ఆకుల సోమనర్సయ్యకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త :

కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ పరిశోధకుడు ఆకుల సోమనర్సయ్యకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఆకుల సోమనర్సయ్య సాలిడ్ వేస్ట్



మేనేజ్మెంట్ ఇన్‌గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.నరసింహరావు పర్యవేక్షణలో పూర్తి చేశారు. వల్మిడి గ్రామం పాలకుర్తి మండలం జనగామ జిల్లాకు చెందిన డాక్టర్ ఆకుల సోమనర్సయ్య ప్రస్తుతం హన్మకొండ లోని ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల నందు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పరిశోధకులు డాక్టర్ సోమనర్సయ్యను అభినందించారు.

## నేడు నరసింహావతారంలో స్వామివారి దర్శనం

భద్రాచలం డిసెంబర్ 25 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల సందర్భంగా నేడు తదియ సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారన్ని ధరించాడు. ఈ అవతారమును స్వల్పకాలికమైనా భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తి పొందుతారు.

# నేరాలు-దారుణాలు

## దేవుడు మానవుడై అవతరించిన రోజు...

**-భక్తిశ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



దేవుడు మానవుడై అవతరించిన రోజు క్రిస్మస్ అని, అత్యంత భక్తిశ్రద్ధలతో పారవశ్యంతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులంతా మనస్ఫూర్తిగా సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదిన వేడుకలని క్రైస్తవ మత పెద్దలు అన్నారు. మండలంలోని ములుగుపల్లి జీసస్ పవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజ్‌పాయ్ జయంతి వేడుకలు



భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పాయ్ 98వ జయంతి వేడుకలు బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుక, స్రవంతి, కక్కర్ల కార్తీక్, ఆసం సురేష్, మచ్చవిష్ణు, ఆవుల తిరుపతి, రసకట్ల సందీప్, కంచం రమేష్, కోడెం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడులతో తరలిన అయ్యప్ప భక్తులు



చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అయ్యప్పస్వామి భక్తులు ఇరుముడులతో ఆదివారం శబరికి తరలివెళ్లారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఆలయం వద్ద గురుస్వామి గొడిశాల సురేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపి ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం అయ్యప్పమాలదారులు శబరిమలకు తరలివెళ్లారు. ఈ పూజా కార్యక్రమంలో గొడిశాల మల్లయ్య, భవాని, భవాని, రజిత, కవిత, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# పాలడుగు భాస్కర్‌ను ఆత్మీయంగా అభినందించిన తోటిస్నేహితులు

**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:**
సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా రెండవసారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా గార్లమండల కేంద్రానికి చెందిన పాలడుగు భాస్కర్‌ను 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న చిన్ననాటి తోటిమిత్రులు ఘనంగా సన్మానించి అభినందించారు. క్రిస్మస్ వేడుకలకు గార్లకువచ్చిన పాలడుగు భాస్కర్ దంపతులకు ఆదివారం మండల కేంద్రంలో ముల్కలపల్లి ప్రసాద్ ఆద్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాలడుగు భాస్కర్ దంపతులకు పుష ్పగుచ్చాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి కార్మికుల, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి ప్రజాహృదయాల్లో నిలిచిపోవాలని చిన్ననాటి మిత్రులు మనస్పూర్తిగా కోరారు. అనంతరం 1989-90 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకొని 33యేండ్లు కావస్తుందని, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. నిర్వహణ కమిటి చైర్మన్, కో-చైర్మన్‌గా కత్తి బాలరాజు, వి.శ్రీనివాసరావు కాగా, కన్వీనర్లుగా జి.వీరన్న, జాటోత్ వీరన్న, కోశాధికారిగా ఎస్‌డి.రజాలి గౌరవ సలహాదారులుగా పాలడుగు భాస్కర్, బాలాజీ, మెరుగు శ్రీనివాస్,లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ముల్కలపల్లి ప్రసాద్, రజాలి, బాలరాజు, జి.వీరన్న, జె.వీరన్న, వి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఉపేందర్, బాలాజీ, అంబయ్య, సత్యనారాయణ, సారంగంపాణి, ఉమాకర్, నగేష్, దుర్గాప్రసాద్, మైసయ్య, ఐలేష్, మల్లేష్, తదితరులున్నారు.



# పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరవచ్చు

**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతి ఒక్కరికి పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరగలమని జిల్లా వ్యాయామ, విద్యా ఉపాధ్యాయులు జిల్లా ఉపాధ్యక్షులు పుష్పలత అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్ధులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చాంప్లా నాయక్, డిఎస్ శంకర్ నాయక్, సునీత, వెంకటేశ్వర్లు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు డి. మోహన్ నాయక్, పాల్గొన్నారు.



# నిరుపేద ఆడపిల్ల పైచదువుకు అండగా నిలిచిన కడియం ఫౌండేషన్



**రఘునాథపల్లి, డిసెంబరు25 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని బానాజీపేట గ్రామానికిచెందిన చాట్ల గణేష్ వృత్తిరిత్యా తాపీమేస్త్రీ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. తన పేదరికం దృష్టిలో పెట్టుకుని అతని కూతరు చాట్ల శివాని ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐఐటీ వారణాసిలో ఎంఎస్సీ చదవడానికి తమవంతుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఫౌండేషన్ ద్వారా రూ.21వేలు ఆర్థిక సహకారం అందచేశారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కడియం ఫౌండేషన్ ద్వారా నిరుపేదలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుబంధు సమితి నాయకులు మారజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ గైని శ్రీనివాస్, లోనే శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మరిపెడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని క్రైస్తవులు ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. తెల్లవారు జాము నుండి క్రైస్తవులు చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో ఏసుప్రభును స్మరించుకుంటూ చర్చిలలో ప్రార్ధనలు చేపట్టారు. దీంతో ప్రతి చర్చిలో పండుగ వాతావరణం నెలకొంది.

## పోతన విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**పాలకుర్తి, డిసెంబరు25 ప్రభాతవార్త :**
మండలంలోని బమ్మెర గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో పోతన విగ్రహ ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని అన్నారు. పోతనామాత్యుడు జన్మించిన గ్రామంలోని మహోత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కొత్తోజు నాగచారికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాపాక సత్యనారాయణ, బత్తిని గోపాల్, సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్ అండ్‌పాల్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జనగామ టౌన్, డిసెంబరు25 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని సెయింట్ పీటర్ అండ్‌పాల్ చర్చిలో ఆదివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నట్లు చర్చి ఫాదర్ ఇన్నారెడ్డి, కౌన్సిల్ మెంబర్ పెద్దోజు జగదీష్ తెలిపారు. ఈసందర్భంగా అన్నిమతాలను గౌరవిస్తూ క్రిస్మస్ పండుగకు అందరిని ఆహ్వానించడం జరిగిందని, కుల మత బేధం లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉడుముల ఆస్పత్రి సిస్టర్ ఇన్నమ్మ, సంఘస్తులు సంతోషి రాంప్రసాదన, నందగోపాల్, కొత్తస్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కురవి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు వివిధ గ్రామాలలో గల చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఎమ్మెల్యే సీతక్క పర్యటను విజయవంతం చేయండి

**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో కొమరంభీం విగ్రహావిష్కరణ, పాఖాలయేటి చెక్‌డ్యాం, పలుకార్యక్రమాలలో ములుగు శాసనసభ్యురాలు ధనసరి సీతక్క ముఖ్య అతిధిగా పాల్గొనున్న పర్యటనలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రేస్ పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. తొలుత స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించి, మద్యాహ్నం 2గంటలకు పార్టి నాయకులతో కలిసి ఆమే రాంపురం గార్ల మద్యన ఉన్న పాఖాల చెక్‌డ్యాంను సందర్శించున్నారని తెలిపారు. అనంతరం వర్తకసంఘం భవన్‌లో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటారని పెర్కొన్నారు. ఈకార్యక్రమానికి పార్టి సీనియర్ నాయకులు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యూత్‌నాయకులు, రైతుకిసాన్, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్‌టియుసి యూనియన్, బిసి, ఎస్సి, ఎస్టి సెల్, మైనార్టి సంఘనాయకులు, పార్టి అనుబంధ సంఘాల నాయకులు, పార్టి అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రైటప్: ఎమ్మెల్యేని కలిసిన జర్నలిస్టులు

### ఎమ్మెల్యేని పరామర్శించిన జర్నలిస్టులు



**మహబూబాబాద్ / చిన్నగూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
గత కొన్ని నెలల క్రితం మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకొని హైద్రాబాద్‌లో తన నివాసంలో విశ్రాంతి పొందిన తర్వాత గత కొద్ది రోజుల క్రితం చిన్నగూడూరు మండలం తన స్వగ్రామమైన ఉగ్గంపల్లికి వచ్చిన సందర్భంలో ఆదివారం వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, గుండోజు శ్రీనివాస్, ముఖేష్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గుట్కా, అంబర్ నిషేధించాలి




**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా గుట్కా, అంబర్ ప్యాకెట్లను కొంతమంది గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు జరుపుతున్నారని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్ విక్రయాలను ఉన్నతాధికారులు అడ్డుకట్ట వేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని, ఇప్పటికైనా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పి. రాజు, శివ, రాజు, సురేష్, కర్ణాకర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# తెరాసలో వర్గపోరు ఆరున్నొక్క రాగం...!

◆ కారు పార్టీలో కలహాల కాపురం..? ◆ గండ్ర వర్సెస్ సిరికొండ ◆ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలో మొదలైన వర్గపోరు ◆ కొప్పులలో ఆగని కుమ్ములాట.. ఎటుదారితీస్తుందో..? ◆ అభిమాన ప్రజల్లో అయోమయం



**శాయంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త :** సొంత పార్టీలో నేతల మధ్య చెలరేగుతున్న పోరు ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఒంటికాలిపై నిలిచి కస్సున మాట్లాడడం... సన్నిహితంగా ఉండాల్సిన ఒకే పార్టీ నేతలు అయినప్పటికీ వీరి మధ్య పుట్టుకొస్తున్న వివాదాల వలన దూరం ఇంకాస్త పెరుగుతోంది. ఇదంతా కారుపార్టీలో జరుగుతున్న వివాదాల జోరు.. ఎమ్మెల్యే గండ్ర వర్సెస్ మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి మధ్య కొనసాగుతున్న పోరు ఆగ్గిరాజేస్తోంది. భూపాలపల్లి జిల్లా నియోజకవర్గంలో గులాబీ పార్టీలో ఇద్దరు నేతలు వర్గాలుగా విడిపోయి తమతమ వర్గాల కోసం కత్తులు దూస్తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్యమొదలైన వర్గాల యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మధ్య వర్గ పోరు ఆగ్గిరాజేస్తోంది. ఆధిపత్యంకోసం రెండువర్గాలు కత్తులు దూసుకుంటున్నాయి. వర్గాలు విడిపోయి ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటు న్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని ఎమ్మెల్యే టార్గెట్ చేయడానికి కారణాలేంటీ...? భూపాలపల్లి జిల్లా నియోజకవర్గంలో గులాబీ పార్టీలో విబేధాలు తారాస్థాయికి చేరాయి. ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ మధ్య విబేధాలు రోజురోజుకు ముదురుతున్నాయి. ఎమ్మెల్యే గండ్ర మొదట హస్తంతో చేతులు కలిపి కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీచేసి మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిపై ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత కొన్ని కారణాల వలన ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్‌పార్టీ నుంచి టీఆర్ఎస్‌పార్టీ పంచకు చేరారు. ఇదిలా ఉంటే సిరికొండ మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పరాజయం పాలైన తరువాత అధిష్టానం ఎమ్మెల్సీ పదవి ఎన్నికయ్యారు. ఇలా సిరికొండ మరింత బలాన్ని పుంజుకుంది. ఈ ఇరువురు నేతలది ఒకే నియోజకవర్గం కావడంతో ఒకరిపై ఒకరు ఆధిపత్యం సాధించేందుకు పరుగులు తీస్తున్నారు. రెండువర్గాలుగా విడిపోయి తమతమ వర్గాలకోసం అధికారులతో కయ్యానికి దిగుతున్నారు. పదవులైనా, కీలకబాధనయతలు అయినా తమవర్గం వారికి అప్పగించాలని పోటీపడుతున్నారు. ఒకవర్గానికి ఇస్తే మరోవర్గం వారు అధికారులపై తమ వర్గీయులకు పదవులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఒత్తిడి చేస్తున్నారు. మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండకు అనుకూలంగా వ్యవహరిస్తే ఎమ్మెల్యే గండ్రకు కోపం వస్తోందట..? ఈ ఇద్దరి నేతల కయ్యం అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వర్గాల ఒత్తిడిని తట్టుకోలేక అధికారులు బదిలీ అవ్వడంకోసం సన్నాహాలు చేస్తున్నారట. ఇలా ఒకటి కాదు రెండుకాదు ప్రతీది పోటీగా మారుతుండడంతో సొంత గూటిలో రెండు కుంపట్ల బాధ భరించలేక ఇక లాభం లేదనుకొని అధిష్టానం రంగంలోకి దిగి ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెంచేందుకు ఆలోచిస్తున్నట్లు సమాచారం. మరి ఇప్పుడైనా వర్గాలను పెంచి పోషించడం ఆపి కలిసికట్టుగా సొంతపార్టీని మరింత బలపరిచేందుకు సహాయపడతారో లేదో వేచి చూడాలి...

**- జన్మదినంతో మొదలైన వర్గబేధం...:**

శాయంపేట మండలకేంద్రంలోని కూడలిలో తెలంగాణ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మండలకేంద్రంలో డీజే పాటలతో డప్పుచప్పుళ్లతో భారీ ఎత్తున కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. వంగాల నారాయణరెడ్డి తెరాస ముఖ్య నాయకుని ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో వేడుకలు నిర్వహించామని ఆయనే మా అండని ఆయన మా భరోసా అని తెరాస పార్టీ ముఖ్యనాయకులు, సిరికొండ యువజన నాయకులు అభిమానులు చాటుకున్నారు. అప్పటినుంచి విబేధాలు ఏర్పడి వర్గఓరు బహిర్గతమైంది. గత కొద్దిరోజుల క్రితం కొప్పుల గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ సిరికొండ పేరు కింది వరుసలో పెట్టడంపై ఆయన వర్గీయులు అభ్యంతరం వ్యక్తంచేస్తూ రెండు వర్గాలు పరస్పరం దాడిచేసుకుని రక్తం చిందే వరకు వెళ్లింది. ఈ వర్గపోరు ముందుముందు ఎంత వరకు దారితీస్తుందోనని మండలంలోని పార్టీ అభిమానులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ప్రతిపక్షాలకు లాభం చేకూరే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకుల అంచనా.




## మైనారిటీల సంక్షేమంపై ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక దృష్టి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** మైనారిటీ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీలకు రుణాలు ఇచ్చేందుకు తొలుత 50 కోట్లు మంజూరు చేయగా మైనార్టీలలో పేదలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ప్రకటించిన నిధులు సరిపోవని వరంగల్ జిల్లా మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ని కలిసి విన్నవించగా ఇట్టి విషయాన్ని ఆయన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందిస్తూ ప్రభుత్వం 50 నుండి 120 కోట్లకు నిధులను పెంచింది. ఇట్టి విషయం పట్ల మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సబ్బండవ ర్గాల సంక్షేమవాది కేసిఆర్ మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందిస్తున్నారని వారికి మైనార్టీలు ఎల్లా వేలలా అండగా ఉంటామని వారన్నారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సర్వమతాల సంక్షేమమే ధ్యేంగా కౌలిక విధానంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా తయారు చేసిన ఘతన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దక్కుతుందని, ఉమ్మడి పాలనలో మైనార్టీలను చిన్న చూపు చూసిన ప్రభుత్వాలే తప్ప గౌరవించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. 120 కోట్లతో తర్వలోనే మైనార్టీలను ఆర్థికంగా ఆదుకునేందుకు రుణాలు అందిస్తామని చీఫ్‌విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు నయిమోద్దిన్, మైనార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ కద్దుస్ మహ్మద్, ఖలీల్, నజీర్, మహమూద్, ఎండి. ఫిరాజ్, పర్వీన్, తస్లిమ్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలో భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకల సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రతిమకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మాట్లాడుతూ భారతదేశానికి వాజ్‌పేయిచేసిన కృషి మరువలేనిది అని వారి నాయకత్వం, దృక్పథం లక్షాధి మంది ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాయన్నారు. అని దేశహితమే లక్ష్యంగా రాజనీతజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటరియన్గా దేశ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న వాజపేయి జీవితం మనందరికి స్ఫూర్తి దాయకమని, మాజీ ప్రధాని భారతర్నత అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి ఘనంగా నివాళ్లర్పిస్తున్నామని అన్నారు. నివాళ్లర్పించిన వారిలో మాజీ మంత్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గుండె విజయరామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జైపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఓంప్రకాష్, భగవాన్, ఉపాధ్యాయ జిల్లా నాయకులు రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ 3,5 సెమిస్టర్ పరీక్షలు వాయిదా

**ఎద్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో ఈనెల 28నుంచి జరగనున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలను పోలీస్ రిక్రూట్‌మెంట్ ఈవెంట్స్ దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## యేసుక్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ప్రేమను పంచుతాయి

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్- రేవతి దంపతులు ఫాతిమనగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీమణులందరికి ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చీఫ్‌విప్ 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ బెత్తేహం బాప్టిస్ట్ చర్చి, హనుమకొండ లష్కర్ బజార్లోని సిబిసి చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. కల్వరి టెంపుల్ కమిటీ సభ్యులు చీఫ్ విప్ దంపతులను క్యాంపు కార్యాలయంలో కలిసి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కరుణ, ప్రేమ, దాతృత్వం త్యాగం, ఇవన్నీ తన జీవతం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా యేసుక్రీస్తు మార్గనిర్దేం చేశారు. తెలంగాణ ప్రజలకు కరుణమయుని ఆశీస్సులు దీవెనులు లభించాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి



**శాయంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త :** పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలనునింపాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శాయంపేట మండలకేంద్రంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరంజీఎస్ఆర్ మాట్లాడుతూ ఏ మతమైనా విశ్వశాంతినే ప్రభోదిస్తుందని, శాంతియుత సహజీవనమే క్రిస్మస్ పండుగ మనకందించే సందేశమని తెలిపారు. జీసస్ ప్రవచించిన ప్రేమ, దయ, సేవాగుణాలతో సమాజం శాంతిసౌఖ్యాలతో వెల్లివిరియాలని పేర్కొన్నారు. క్రైస్తవ ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌నాయకులు మారపెల్లి బుజ్జన్న, చింతల రవిపాల్, మారపెల్లి కట్టయ్య, మార్కండేయ, నాగరాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు





**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట బిజెపి కార్యాలయంలో ప్రతి బూత్‌లలో అటల్‌బిహారి వాజిపేయి 98వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ పాల్గొని మాట్లాడుతూ అధికారం కన్నా పార్టీల కన్నా మనకు ఈ దేశమే శాశ్వతం అని చాటిచెప్పి ఈ మట్టి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డ అటల్‌బిహారీ వాజ్‌పేయి అని అన్నారు. నేడు వారి జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి సూపరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, చిలువేరు రజిని భారతి, రమేష్, రవి, హైమ రామకృష్ణయాదవ్, వంగ అశోక్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, నూనె రంజిత్, పుట్ట కవిత, పుట్ట రాజు, కందికొండ శ్రీను, వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు పెంచాల సతీష్, నర్సంపేట పట్టణ యువ మోర్చా ఉపాధ్యక్షులు పెంచాల సతీష్, నర్సంపేట పట్టణ యువమోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, జనరల్ సెక్రటరి సామల ప్రవీణ్ కుమార్, బొడిగె ఈశ్వర్, చింతం విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

దేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్‌బిహారి వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు మండలంలోని ఉప్పపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పయ్ దేశాభివృద్ధి కోసం చేసిన సేవలు మరిచిపోలేమన్నారు. స్వర్థం లేకుండా కేవలం జీవితాంతం ప్రజాసేవకు అంఖితం అయ్యాడన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంగెం శంకర్, విజయ్‌కుమార్‌రెడ్డి, రాజు, కర్ణాకర్, బాలకొమురు, రమేష్, ఎండి.గౌస్‌పాషా, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన ఆదివారం బస్టాండు కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అవినీతి రహిత పాలకుడు మచ్చలేని మహానాయకుడు మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పయ్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, యువ మోర్చా అధ్యక్షులు సాయి కుమార్, వక్కల శివకుమార్, కుమారస్వామి, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

భారతరత్న మంచికి మారుపేరు మాజి ప్రధాని ప్రియతమ నేత అటలన బిహారి వాజ్పేయి 98వ జయంతి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నెక్కొండ మండల కేంద్రంలో మండల నాయకత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సింగారపు రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మాచర్ల రాజేందర్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం యాసంగి పంట రుణాలు ఇవ్వాలి



**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం యాసంగి పంట రుణాలు ఇవ్వాలని ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, కౌలు, పోడు రైతులకు రుణాలు ఇవ్వాలని, రైతుబంధు నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ రైతు సంఘ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. అనంతరం శోభన్ మాట్లాడుతూ 2022 యాసంగి సాగు ప్రారంభమై ఇంతవరకు బ్యాంకులు ప్రకటించిన రుణ ప్రణాళికను అమలు చేయలేదు. రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ పంట రుణాల యాసంగికి రూ. 34154 కోట్లు ప్రకటించారు. కానీ ఆచరణలో రుణాల పంపిణి జరగడం లేదన్నారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం రైతుల నుండి వసూళ్ల కానీ జప్తులు కానీ చేయరాదు, వ్యవసాయ పనుల్లో మునిగివున్న రైతుల గందరగోళం కాకుండా చూడాలన్నారు. అయినా బ్యాంకులు అతిక్రమణలు చేస్తూనే వున్నాయి. బ్యాంఎకులు చేస్తున్న మరో అతిక్రమణ ఏమిటంటే తమ వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంట రుణాలివ్వాలన్నారు. మిగిలిన 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ గానీ, జిల్లా స్థాయిలో జరుగుతున్న బ్యాంకర్ల సమావేశాలు గానీ విషయాలు పాటించడం లేదన్నారు. ఆ కమిటీలలో రైతు ప్రతినిధులను లేకుండా చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇస్తామని చెప్పిన బ్యాంకర్లు ఏనాడు ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇస్తామని చెప్పిన బ్యాంకర్లు ఏనాడు ఆ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఇలాంటి కీలక తరుణంలో రైతులు యంత్రాల అద్దెలు, ఉపకరణాలు, కొనుగోళ్లు, కూళ్ల తదితర పనులకు డబ్బు చాలా అవసరం. ఈ ఇబ్బందుల నుండి బయట పడడానికి చాలా మంది రైతులు ప్రైవేటు రుణాలపై పరుగులు పెడుతున్నారన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు 24 శాతం నుండి 36 శాతం అక్రమ వడ్డీలు వసూలు చేస్తున్నారన్నారు. వడ్డీ భారం పెరిగి అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బీరం శ్రీనివాస్, పిండి రాములు, కట్కూరి శ్రీనివాసరెడ్డి, వేములపల్లి ఓదేలు, ఎస్‌కే అన్వర్, గొర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొనాక్ర.

# అమరవీరుల త్యాగాలను మరువలేము



**దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఆదివారం సిరిబొమ్మ లక్ష్మినారాయణ, కత్తి సాంబయ్యల 34వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం గ్రామంలో పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. బూర్జువ భ్యూస్వామ్య పెట్టుబడిదారి సమాజంలో అవినీతి అక్రమాలు దోపిడి విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పేద, మధ్యతరగతి కనీస అవసరాలు తీర్చుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు. ఆకలి చావులు, ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమన్నారు. ఈ కార్యక్రమంలో గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, నాగెల్లి కొమురయ్య, గడ్డం నాగార్జున, వంగాల రాగసుధ, సావిత్రి, సింగతి మల్లికార్జున్, కుసుంబ బాబురావు, సాంబయ్య, కందికొండ కుమారస్వామి, సర్పంచ్ మంత ప్రభాకర్, పేరబోయిన ఐలోని, బుడిమె సురేందర్, గీసపాక కొమురయ్య, మొగిళి, బాసాని బాబురావు, చేరాలు, సిరబొమ్మల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చి నందు నిర్వహించిన వేడుకల్లో దైవ ఆరాధికుల మధ్య కేక్ కట్ చేసి ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినికిషన్, పట్టణ పార్టీ అద్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు బాణాల ఇందిరా, దార్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

క్రిస్మస్ పర్వదిన వేడుకలు మండలంలో ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. గత నెల రోజుల నుండి మొదలైన వేడుకల్లో క్రిస్మస్‌తో అంగరంగ వైభవంగా మొగిసాయి. ఈ వేడుకను పురస్కరించుకొని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలోని పునీత రాయప్ప చర్చివద్ద జరిగిన వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అలాగే చెన్నారావుపేట, జోజిపేట, అక్కల్‌చెడ, సూర్యపేట తండా, కోనాపురం, లింగగిరి, తదితర గ్రామాల్లోని చర్చిల్లో తిమ్మరాయినిపహడ్ చర్చి ఫాదర్ యాగారెడ్డి, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపి రాంరెడ్డి, అశోక్, సొసైటి వైస్ చైర్మన్ వంశీ, కొండవీటి ప్రదీప్‌కుమార్, పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలు క్రిస్టియన్ సోదరి సోదరమణులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రాంపూర్ గ్రామ చర్చిలో స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్‌తో పాటు ఫాస్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడంతో పాటు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో ఫాస్టర్ ఇవిప్రసాద్, క్రీస్తు సూక్తులు వినిపించడంతో పాటు శాంతి సందేశం అందించి క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి నాగెల్లి ప్రకాష్, ఎంపిటిసి జన్ను జయరావు, పొడేటి ప్రకాషం, పరికి రత్నం, పొడేటి సాగర్, సుందర్, త్యాగరాజు, సమ్మయ్య, అశోక్‌తో పాటు శ్రీమైత్రి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**దుగ్గొండిలో...**

యేసు ప్రభువు జన్మదినం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని పలు చర్చిల్లో కేక్‌లు కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోని వెంకటాపురం బీసీ కాలని చర్చిలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ కేక్‌ను కట్ చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొల్లూరి విజయ మోహన్‌రావు, భాస్కర్, పాలెపాక జాన్‌డేవిస్, కందిపల్లి శంకర్, పొగాకు బాలకృష్ణ, ఎడిఎఫ్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, సెక్రటరి జమాలోద్దిన్, కక్కెర్ల మల్లికార్జున్, కక్కెర్ల సాంబయ్య, మంద అనిల్, గొర్కటి రాజ్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మంగపేటలో నూతన రోడ్లు మంజూరు

### ప్రభుత్వం జీడీఎఫ్ నిధులు మంజూరు చేయాలి

### మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సీతక్క

### పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

*మంగపేట డిశంబర్25, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి అధ్యక్షతన ఆదివారం ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా ఆల్ ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. మంగపేట మండలంలోని నూతనంగా రోడ్లుకు నిధులు మంజూరు చేయించిన వారికి ఎమ్మెల్యేలకు సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా మంజూరైన రోడ్ల వివరాలను సీతక్క విలేకరులకు వివరించారు. మంగపేట మండలంలోని ఆర్అండ్బీ రోడ్డు నుండి అఖినేపల్లి మల్లారం వరకు రూపాయలు 2కోట్ల 42లక్షలు, ఆర్అండ్బీ రోడ్డు ను ండి తిమ్మాపూర్ క్రాస్ మీదుగా రాంచంద్రునిపేట వరకు రూపాయలు 28లక్షలు, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డు నుండి తిమ్మాపూర్ మీదుగా దోమెడ వరకు రూపాయలు 1కోటి 60లక్షలు, ఆర్ఎండ్బీ ఏటూర్నాగారం నుండి బ్రాహ్మణపల్లి వరకు రూపాయలు 7కోట్ల 15లక్షలు నూతనంగా రోడ్లను మంజూరు చేశారు. వాటి విలువ 11కోట్ల 45లక్షలు మంజూరయ్యాయని సీతక్క తెలిపారు. మంగపేట మండలంలోని పలు గ్రామ పంచాయితీలకు కూడా రోడ్లను మ ంజూరు చేయడం జరిగిందని అదే విధంగా ఏటూర్నాగారం ఐటీడిఏ నుండి కూడా నూతనంగా రోడ్లు మంజూరు చేయడం జరిగిందని పాత చీపురు దుబ్బ , కొత్త చీపురు దుబ్బ , బ్రాహ్మణపల్లి గ్రామంలో అంర్గత రోడ్లు మంజూరు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ములుగు ప్రాంత ప్రజలు తెలంగాణా రాష్ట్రంలో ఉన్నారని అభివృద్ధికి సహకరించాలని కోరుతూ అదే విధంగా ఎమ్మెల్యేలకు ఇవ్వాల్సి న జీడీఎఫ్ నిధులను ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయెక్క జీడీఎఫ్ ఫండ్ కూడా విడుదల చేస్తే ఆయా గ్రామాల అభివృద్ధి సహకరిస్తుందని సీతక్క ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేంద్రబాబు, జిల్లా బీసీసెల్ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సి ంహారావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి, యూత్ కాంగ్రేస్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సు ర్ఖాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బట్టరుశెట్టి గౌతంకుమార్, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, మైప లాలయ్య, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, మండల షోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, కుర్స ం రమేష్, చెట్టుపల్లి ముకుంధం చేట్టుపల్లి వెంకటేశ్వర్లు, పెల్లి సమ్మయ్య, తోట అశోక్, తాలూకా సంపత్, ఐరెడ్డి సంబిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



# ప్రాణాలు పోతాయని తెలిసినా పట్టించుకోని అధికారులు

### పట్టింపులేని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు

### ప్రమాదకరంగా మారిన ములుగు-దేవగిరిపట్నం రోడ్డు

### లేపాక్షి రైస్ మిల్లు సమీపంలో సగం కట్ అయిన రోడ్డు

*ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

ములుగు, దేవగిరిపట్నం, పత్తిపల్లి ద్వారా పొట్లాపూర్ వెళ్లే రోడ్డు మార్గం మరీ ప్రమాదకంగా ఉంది. రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్టాల్సి న సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతాయని తెలిసి కూడా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు నుండి దేవగిరిపట్నం, పత్తిపల్లి, అన్నంపల్లి ద్వారా పొట్లాపూర్ వెళ్లే రోడ్డు పై వర్షాకాలంలో కురిసిన వర్షాలు వరదల కారణంగా పలు చోట్ల రోడ్డు ఒక ప్రక ్క పూర్తిగా తెగిపోయి లోతైన గుంతలు ఏర్పడా ్డయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆ గుంతలో పడి వాహనచోదకులు ప్రాణాలు కోల్పోయే దుస్థితి నెలకొంది. వాస్తవంగా ఈ రోడ్డు గత కొన్నేళ్లుగా శిథిలమై ప్రజలు రవాణ చేయలేని పరిస్థితిలో ఉంది. రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ములుగ ు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ములుగు – దేవగిరిపట్నం వెళ్లే రోడ్డు మార్గంలో లెపాక్షి రైస్ మిల్లు సమీపంలో రెండు చోట్ల వరద కారణంగా రోడ్డు తెగిపోయింది. ప్రజలు నిత్యం లోతట్టు గ్రామాల నుండి ములుగు జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారు. ఇది జరిగి ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్నప్పటికీ కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. అయితే వరద కారణంగా రోడ్డు తెగిపోయి రవాణ యోగ్యంగా లేనప్పుడు, ప్రజల ప్రాణాలు పోయే రీతిలో ఉన్నప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కనీస మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. ములుగు – దేవగిరిపట్నం రోడ్డు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ పరిధిలోకి వస్తుంది. పీఆర్ రోడ్ల పరిస్థితిని పర్యవేక్షించడానికి మండలానికి ఒక ఇంజనీరింగ్ అధికారి ఉండటంతో పాటు జిల్లా కేంద్రంలో డీఈ, ఈఈ లు కూడా ఉంటారు. అయితే ములుగు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న రోడ్డ ు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నప్పటికీ అధికారులకు పట్టింపు లేకపోవడం విడ్డూరంగా ఉంది. పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారుల తీరుపై ఈ ప్రాంత ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కలిగించాలని పలువురు కోరుతున్నారు.



# క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి సిఎం కేసిఆర్ కృషి

### క్రీస్తు బోధనలు అందరికి ఆచరణీయం

### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*వెంకటాపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పలు పథకాలు ప్రవేశపెడుతున్నారని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని కర్మెల్ చర్చి మందిరంలో పాస్టర్ రామిండ్ల రాజేందర్ అధ్యక్షతన ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ తో పాటు ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో సిఎం ముందుకు పోతున్నారని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరించి శాంతి బోధన అనుసరించి మానవులందరూ సన్మార్గంలో పయనించాలని లోకంలో శాంతి కోసం అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరులకు జడ్పీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, వెంకటాపూర్ మండలంలోని ఎం పీటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులు మల్క రమేష్, మండల ప్రధానకార్యదర్శి మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు

### -కాటాపురం చర్చిలో వైభవంగా వేడుకలు

### -మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ముగిసెను

### -కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిన సర్పంచ్, ఎంపీటీసీ

### -ప్రజలను కాపాడే ఏసుక్రీస్తు దివెంచేను

*తాడ్వాయి ప్రభాతవార్త:*

మండలంలోని కాటాపురం వడ్డెర కాలనీలో గల చర్చిలో క్రిస్మస్



సంబరాలు అంబరాన్ని అంటాయి. మూడు రోజులపాటు ఈ చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పాటలు, ఆటలు, డేకరషన్ పోటీలను నిర్వహించారు. శుక్ర, శని, ఆది మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలకు జరిగిన కాటాపురం ఎస్సీ కాలనీ, బెస్తగుంపు, ఐలపురం, తంబపురం, అన్నారం, గంగరం, దామరవాయి, భూపతిపురం, గ్రామాలనుంచి మహిళలు, పిల్లలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ఏసురత్నం తన ఆమూల్యమైన సందేశాన్ని వినిపించారు. పేదలకు అండగా ఏసుక్రీస్తు నిలుస్తాడు అన్నాడు. ఆపద ఉన్నా వాళ్ళు ఏసుక్రీస్తును తలుచుకుంటే ఆపద నుంచి కాపాడుతాడు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏసు క్రీస్తును పూజించాలి అన్నారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద భాగి నర్సి ంహీలు, బోడ ఏసురత్నం, ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరమ్మ, ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ, రాసూరి సంజీవ, రామ్మోహన్, చల్లా రామరావు, బండేల వెంకన్న, బండెల సారయ్య, బండెల సామ్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వెంకటాపురం(నూగూరు),డిశంబర్25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోండాపురంలో వెల్విజన్ పౌండేషన్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు భక్తిశ్రద్ధలతో ఆరాదన నిర్వహించి బైబిల్లోని అంశాలను వారికి వారికి ఉపవ్యాసం చేయడంతో శ్రద్ధగా భక్తితో దేవుని కృపకు పాత్రులయ్యారు అనంతరం పౌండేషన్ ఇంచార్జీ అమోస్ అదర్యంలో నూతన వస్త్రాలను పంపిణీ నిర్వహించారు ఈకార్యక్రమంలో జీవనజ్యోతి,సుశీల,మరియు సంఘం సభ్యులు పాల్గోన్నారు.





# తెరాసలో వర్గపోరు ఆరున్నొక్క రాగం...!

**◆ కారు పార్టీలో కలహాల కాపురం..? ◆ గండ్ర వర్సెస్ సిరికొండ ◆ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలో మొదలైన వర్గపోరు ◆ కొప్పులలో ఆగని కుమ్ములాట.. ఎటుదారితీస్తుందో..? ◆ అభిమాన ప్రజల్లో అయోమయం**




**శాయంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
సొంత పార్టీలో నేతల మధ్య చెలరేగుతున్న పోరు ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఒంటికాలిపై నిలిచి కస్సున మాట్లాడడం... సన్నిహితంగా ఉండాల్సిన ఒకే పార్టీ నేతలు అయినప్పటికీ వీరి మధ్య పుట్టుకొస్తున్న వివాదాల వలన దూరం ఇంకాస్త పెరుగుతోంది. ఇదంతా కారుపార్టీలో జరుగుతున్న వివాదాల జోరు.. ఎమ్మెల్యే గండ్ర వర్సెస్ మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి మధ్య కొనసాగుతున్న పోరు ఆగ్గిరాజేస్తోంది. భూపాలపల్లి జిల్లా నియోజకవర్గంలో గులాబీ పార్టీలో ఇద్దరు నేతలు వర్గాలుగా విడిపోయి తమతమ వర్గాల కోసం కత్తులు దూస్తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్యమొదలైన వర్గాల యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మధ్య వర్గ పోరు ఆగ్గిరాజేస్తోంది. ఆధిపత్యంకోసం రెండువర్గాలు కత్తులు దూసుకుంటున్నాయి. వర్గాలు విడిపోయి ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటున్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని ఎమ్మెల్యే టార్గెట్ చేయడానికి కారణాలేంటీ...? భూపాలపల్లి జిల్లా నియోజకవర్గంలో గులాబీ పార్టీలో విబేధాలు తారాస్థాయికి చేరాయి. ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ మధ్య విబేధాలు రోజురోజుకు ముదురుతున్నాయి. ఎమ్మెల్యే గండ్ర మొదట హస్తంతో చేతులు కలిపి కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీచేసి మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిపై ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత కొన్ని కారణాల వలన ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్‌పార్టీ నుంచి టీఆర్ఎస్‌పార్టీ పంచకు చేరారు. ఇదిలా ఉంటే సిరికొండ మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పరాజయం పాలైన తరువాత అధిష్టానం ఎమ్మెల్సీ పదవి ఎన్నికయ్యారు. ఇలా సిరికొండ మరింత బలాన్ని పుంజుకుంది. ఈ ఇరువురు నేతలది ఒకే నియోజకవర్గం కావడంతో ఒకరిపై ఒకరు ఆధిపత్యం సాధించేందుకు పరుగులు తీస్తున్నారు. రెండువర్గాలుగా విడిపోయి తమతమ వర్గాలకోసం అధికారులతో కయ్యానికి దిగుతున్నారు. పదవులైనా, కీలకబాధనయతలు అయినా తమవర్గం వారికి అప్పగించాలని పోటీపడుతున్నారు. ఒకవర్గానికి ఇస్తే మరోవర్గం వారు అధికారులపై తమ వర్గీయులకు పదవులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఒత్తిడి చేస్తున్నారు. మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండకు అనుకూలంగా వ్యవహరిస్తే ఎమ్మెల్యే గండ్రకు కోపం వస్తోందట..? ఈ ఇద్దరి నేతల కయ్యం అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వర్గాల ఒత్తిడిని తట్టుకోలేక అధికారులు బదిలీ అవ్వడంకోసం సన్నాహాలు చేస్తున్నారట. ఇలా ఒకటి కాదు రెండుకాదు ప్రతీది పోటీగా మారుతుండడంతో సొంత గూటిలో రెండు కుంపట్ల బాధ భరించలేక ఇక లాభం లేదనుకొని అధిష్టానం రంగంలోకి దిగి ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెంచేందుకు ఆలోచిస్తున్నట్లు సమాచారం. మరి ఇప్పుడైనా వర్గాలను పెంచి పోషించడం ఆపి కలిసికట్టుగా సొంతపార్టీని మరింత బలపరిచేందుకు సహాయపడతారో లేదో వేచి చూడాలి...

**– జన్మదినంతో మొదలైన వర్గబేధం..:**
శాయంపేట మండలకేంద్రంలోని కూడలిలో తెలంగాణ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మండలకేంద్రంలో డీజే పాటలతో డప్పుచప్పుళ్లతో భారీ ఎత్తున కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. వంగాల నారాయణరెడ్డి తెరాస ముఖ్య నాయకుని ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో వేడుకలు నిర్వహించామని ఆయనే మా అండని ఆయన మా భరోసా అని తెరాస పార్టీ ముఖ్యనాయకులు, సిరికొండ యువజన నాయకులు అభిమానులు చాటుకున్నారు. అప్పటినుంచి విబేధాలు ఏర్పడి వర్గఓరు బహిర్గతమైంది. గత కొద్దిరోజుల క్రితం కొప్పుల గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ సిరికొండ పేరు కింది వరుసలో పెట్టడంపై ఆయన వర్గీయులు అభ్యంతరం వ్యక్తంచేస్తూ రెండు వర్గాలు పరస్పరం దాడిచేసుకుని రక్తం చిందే వరకు వెళ్లింది. ఈ వర్గపోరు ముందుముందు ఎంత వరకు దారితీస్తుందోనని మండలంలోని పార్టీ అభిమానులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ప్రతిపక్షాలకు లాభం చేకూరే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకుల అంచనా.

## మైనారిటీల సంక్షేమంపై ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక దృష్టి



**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
మైనారిటీ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీలకు రుణాలు ఇచ్చేందుకు తొలుత 50 కోట్లు మంజూరు చేయగా మైనార్టీలలో పేదలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ప్రకటించిన నిధులు సరిపోవని వరంగల్ జిల్లా మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ని కలిసి విన్నవించగా ఇట్టి విషయాన్ని ఆయన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందిస్తూ ప్రభుత్వం 50 నుండి 120 కోట్లకు నిధులను పెంచింది. ఇట్టి విషయం పట్ల మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సబ్బండవ ర్గాల సంక్షేమవాది కేసిఆర్ మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందిస్తున్నారని వారికి మైనార్టీలు ఎల్లా వేలలా అండగా ఉంటామని వారన్నారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సర్వమతాల సంక్షేమమే ధ్యేంగా కౌలిక విధానంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా తయారు చేసిన ఘతన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దక్కుతుందని, ఉమ్మడి పాలనలో మైనార్టీలను చిన్న చూపు చూసిన ప్రభుత్వాలే తప్ప గౌరవించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. 120 కోట్లతో తర్వలోనే మైనార్టీలను ఆర్థికంగా ఆదుకునేందుకు రుణాలు అందిస్తామని చీఫ్‌విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు నయిమొద్దిన్, మైనార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ కద్దుస్ మహ్మద్, ఖలీల్, నజీర్, మహమూద్, ఎండి. ఫిరాజ్, పర్వీన్, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలో భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకల సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రతిమకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మాట్లాడుతూ భారతదేశానికి వాజ్‌పేయిచేసిన కృషి మరువలేనిది అని వారి నాయకత్వం, దృక్పథం లక్షాధి మంది ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాయన్నారు. అని దేశహితమే లక్ష్యంగా రాజనీతజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటరియన్గా దేశ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న వాజపేయి జీవితం మనందరికి స్ఫూర్తి దాయకమని, మాజీ ప్రధాని భారతర్నత అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి ఘనంగా నివాళ్లర్పిస్తున్నామని అన్నారు. నివాళ్లర్పించిన వారిలో మాజీ మంత్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గుండె విజయరామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జైపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఓంప్రకాష్, భగవాన్, ఉపాధ్యాయ జిల్లా నాయకులు రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ 3,5 సెమిస్టర్ పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో ఈనెల 28నుంచి జరగనున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలను పోలీస్ రిక్రూట్‌మెంట్ ఈవెంట్స్ దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## యేసుక్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ప్రేమను పంచుతాయి

**– చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్– రేవతి దంపతులు ఫాతిమనగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీమణులందరికి ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చీఫ్‌విప్ 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ బెత్తేహాం బాప్టిస్ట్ చర్చి, హనుమకొండ లష్కర్ బజార్లోని సిబిసి చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. కల్వరి టెంపుల్ కమిటీ సభ్యులు చీఫ్ విప్ దంపతులను క్యాంపు కార్యాలయంలో కలిసి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కరుణ, ప్రేమ, దాతృత్వం త్యాగం, ఇవన్నీ తన జీవతం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా యేసుక్రీస్తు మార్గనిర్ధేం చేశారు. తెలంగాణ ప్రజలకు కరుణమయుని ఆశీస్సులు దీవెనలు లభించాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి



**శాయంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలనునింపాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శాయంపేట మండలకేంద్రంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరంజీఎస్ఆర్ మాట్లాడుతూ ఏ మతమైనా విశ్వశాంతినే ప్రభోదిస్తుందని, శాంతియుత సహజీవనమే క్రిస్మస్ పండుగ మనకందించే సందేశమని తెలిపారు. జీసస్ ప్రవచించిన ప్రేమ, దయ, సేవాగుణాలతో సమాజం శాంతిసౌఖ్యాలతో వెల్లివిరియాలని పేర్కొన్నారు. క్రైస్తవ ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌నాయకులు మారపెల్లి బుజ్జన్న, చింతల రవిపాల్, మారపెల్లి కట్టయ్య, మార్కండేయ, నాగరాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బిహారి రాజనీతి పరుడు

## ..ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ ఆడేపు వెంకటేష్

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 25:*

భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయి గొప్ప రాజనీతి పరుడని వరంగల్ తూర్పు బిజెపి కంటేస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా 36వ డివిజన్ ఆర్ఎస్ నగర్ ప్రాంతంలో ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడేపు వెంకటేష్ అధ్వర్యంలో వాజపేయి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని అటల్ బీహరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అటల్ బీహరి వాజ్‌పేయి రాజకీయ నాయకుడు రాజనీతిజ్ఞుడు, భారతదేశానికి 10వ ప్రధాన మంత్రి, భారతీయ జనతా పార్టీ బిజెపి సహ వ్యవస్థాపకులలో ఒకరు, సీనియర్ నాయకుడు, రాష్ట్రీయ స్వయం



సేవక్ సంఘ్, హిందూ జాతీయవాద స్వచ్ఛంద సంస్థ సభ్యుడు ఐదు దశాబ్దాలకు పైగా భారత పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ, దిగువ సభకు రెండు సార్లు ఎగువ సభ అయిన రాజ్యసభకు పది సార్లు ఎన్నికయ్యారు. అతడి దేశసేవ కొన్ని మాటాల్లో వివరించలేనివి సీనియర్ సిటిజన్స్ కి పించన్లు, మహిళలకు రుణాలు, యఫ్. ఆర్.బీఎమ్ చట్టం, నేషనల్ హైవే నిర్మాణాలు ఎలా అనేక గొప్ప ప్రయోజనాలు పేదలకి అందేలా చేసిన వ్యక్తి వాజపేయి అని అన్నారు. ఈ కారక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరి బాకం హరిశంకర్, ఉపాధ్యాక్షులు కనుకుంట్లా రంజిత్,రఘునారెడ్డి, పిట్టల కిరణ్, సిద్దం నరేష్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్, మాదాసి రాజు, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి, కిసాన్ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి నాగరాజు, తూర్పు నియోజకవర్గం నాయకులు బండి సుజాత, కోమాకుల నాగరాజు, తగరపు బాబు, కందిమల్ల మహేష్, ఆడేపు మధుసూధన్, ఆకారపు శేఖర్, డివిజన్ ఐటి సెల్‌జోగు మధుకుమార్, బండారి జయంత్, కృష్ణ, నరేష్ ఇతర నాయకులు ఉన్నారు.

# తూర్పు బిజెపి అధ్వర్యంలో అటల్ జీ జయంతి వేడుకలు

## ..నగరంలో భారత రత్న అటల్ జీకి ఘన నివాళులు

## ..తూర్పు బిజెపి కంటేస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 25:*

భారత రత్న భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయి 98వ జయంతి వేడుకలు వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని కరీమబాద్, చౌరస్తా, కాశీబుగ్గ, కొత్తవాడ, ఖిలావరంగల్, నాయుడు పంపు జంక్షన్లో తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వరంగల్‌తూర్పు బిజెపి కంటేస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని అటల్ జీ చిత్రపటాలకు పూల మాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగరంలోని పలు డివిజన్లలో పండ్లు స్వీట్స్,



పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భరతదేశానికి ధశ ధిశా నిర్ధేశం చేసిన మహ నీయుడని నితికి నిజాయితీకి పేరుగాంచిన గోప్ప నాయకుడని పేర్కొన్నారు. మారుమూల గ్రామానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు, టెలిఫోన్ అనేక సౌకర్యాలు అనాడే దేశ ప్రజలకు అందించిన రాజనీతజ్ఞుడు అని అన్నారు. భారతదేశానికి, భారతీయ జనతా పార్టీకి అందించిన సేవలు అనేకమని ప్రతి కార్యకర్త అటల్జీని ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి తోడ్ప డాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాకం హరిశంకర్, రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, ఓం ప్రకాశ్ కొలారియా, సముద్రాల పరమేశ్వర్, కోమాకుల నాగరాజు, తోట సతీష్, కారంపొడి ఉమేష్, మైదాం వీరాస్వామి, మల్లాడి రామ్‌రెడ్డి, మహంకాళి, బన్నప్రభాకర్, బండి సాంబయ్య యాదవ్ మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, మురళి మనోహర్, మైదాం వీరస్వామి, మేకల లింగమూర్తి, ఆడేపు వెంకటేష్, కూచన క్రాంతి, బండారి రవీందర్, మన్నె సాంబయ్య, అల్లి అజయ్ పుప్పాల శ్రీనివాస్, రాజేష్, ఉపాధ్యాయ సుంచు కేశవ్, పోతన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర మహసభ పోస్టర్ అవిష్కరణ

*హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 25:*



హసన్‌పర్తి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గబ్బేట సతీష్ ఆధ్వర్యంలో డిసెంబర్ 29న జరిగే రాష్ట్ర మహసభ వాల్ పోస్టర్ ను అదివారం ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హజరై ప్రసంగిస్తూ ఉపాధి హమీ చట్టాలను పరి రక్షించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని కూలీ రేట్టును 600 రూపాయలకు పెంచాలని అన్నారు. అలాగే పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించుకోవటానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. డిసెంబర్ 29 న ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మహసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి జయ, పోతారాజు, ఆంజినేయులు, రమ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సతీష్

*భీమదేవర పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25:*

భీమదేవర పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో స్థానికి ఎమ్మెల్యే ఉడుతల సతీష్ బాబు పాల్గొన్నారు. ఆదివారం పెంతకోస్టు చర్చి పాస్టర్ సీయోను రాజ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పీచైర్మన్ సధీర్ పాల్గొని కేక్ కట్ చేసి క్రౌస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ చర్చి ఫాదర్ తనకున్న రెండు ఎకరాల పొలాన్ని అమ్మి చర్చిని నిర్మంచి తన కుటుంబ సభ్యులతో దేవుని సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. తన వంగు సభాయంగా చర్చికి కావాల్సి న సౌకర్యాలు అందిస్తానని, తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేష్, స్థానిక పర్పంచ్ స్వాతి నాగరాజు, జిల్లా కోఅప్షన్ సభ్యుల అధ్యక్షులు మహెందర్ రెడ్డి, జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, వంగర ఎంపిపటిసి కౌసల్య, భీమదేవర పల్లి ఎంపిటిసి రమ ఆంజనేయులు, సునిల్, కృష్ణబాబు, చేపల సరేందర్, రఘురాం, రవీణ్, శరత్, తదితరులు పాల్గోన్నారు.






# ఘనంగా అటల్ జీ జయంతి వేడుకలు

*హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 25:*



మండలంలోని 66వ డివిజన్ బిజెపి డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి సెంటర్ యందు వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హజరై అటల్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన ఘననీయుడని నీతి నిజాయితీకి పేరుగాంచిన నాయకుడని పేర్కొన్నారు. మారుమాల గ్రామానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు, టెలిఫోన్ అనేక సౌకర్యాలు అనాడే అదించిన రాజనీతజ్ఞుడు అని తెలిపారు. భారత దేశానికి, భారతీయ జనతా పార్టీకి అందించిన సేవలు అనేకమని ప్రతి కార్యకర్త అటల్జీని ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారపెల్లి రామ చంద్ర రెడ్డి, తాళ్ల రమేష్, తంగెళ్లపెల్లి రమేష్, తాళ్ల శ్యాంసుందర్, వెల్పుల రమేష్ వెలుగటి తిరుపతిరెడ్డి, ఇమ్మడి కరుణాకర్, పోలెపాక నిశాంత్, దాది మదుసుదన్, ఉప్పుల సురేందర్, పోతరాజు ప్రభాకర్, ఆకుతోట సాంబయ్య, మారం తిరుపతి, మహేంద్రచారి, గుడికందుల సాంబయ్య, మోడం వినయ్, గోపగాని విద్యాధర్, వేల్పుల చక్రి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఉన్న వారికే ఇండ్ల స్థలాలు చెందాలి

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ప్రభుత వ్ం పేదలకు ఇచ్చిన సర్వే నం 105,106 లో గల ఇండ్ల స్థలాలు పట్టాలు ఉన్న వారికే చెందాలని గ్రామానికి చెందిన కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన కొంగంటి రాజయ్య,కొంగంటి రమేష్, కొంగంటి భద్రయ్య, భాషిక అయిలుమల్లు,భాషిక ఓదెలు,భాషిక మల్లయ్య మరియ కొందరు మీడియా ముందు వారి ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ స్థలాలు ప్రభుత్వం నుండి పట్టా పొంది ఉన్నామని పట్టా లేని వారు ఈ స్తలాలు మాకు చెందుతాయని మాకు తెలియకుండానే ఈ స్థలాన్ని చదును చేస్తూ అడిగితే బెదిరిస్తున్నట్లు తెలిపారు.అంతే కాకుండా ఈ అసైన్డ్ స్థలాలను అమ్మడానికి గ్రామంలోని వాట ్సప్ గ్రూపులలో పోస్టులు పెడుతున్నట్లు వారు ఆరోపించారు.ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు మా వద్దనే ఉన్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నామని అందుకే ఇన్ని రోజులు నిర్మాణం చేయలేదని పట్టాలు ఉన ్న వారికే స్థలాలు చెందేలా అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నట్లు తెలిపారు.పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు విక్రయం జరిగినట్లు గ్రామంలో పలు ఆరోపణలు వినబడుతున్నాయి.

జనగామ వార్త

# నారుమడి ధ్వంసంచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రఘునాథపల్లి, డిసెంబరు25 ప్రభాతవార్త :**

నారుమడిపై గడ్డిమందు చల్లి ధ్వంసంచేసిన గుగులోతు రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని మంగళిబండ తండాకు చెందిన



గుగులోతు లుంబా అనే రైతుపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు లుంబా తెలిపిన వివరాల ప్రకారం మంగళిబండా తండాలో తన రెండుఎకరాల వ్యవసాయ భూమిలో వరిసాగు చేసేందుకు పోసిన నారు మడిని గుగులోతు రవీందర్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడని ఆయన అనుమానం వ్యక్తంచేశాడు. అదేవిధంగా వ్యవసాయ బావి మోటారు తోపాటు పైపులైన్‌కూడా ధ్వంసం చేశారని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. గతంలోకూడా ఇలాగే బావి మోటార్లను ధ్వంసంచేసి పైపులైన్ సైతం ఇదే వ్యక్తి ధ్వంసం చేశాడని రైతు తెలిపారు. దీనిపై గతంలో సైతం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పదేపదే తమ వ్యవసాయ పొలంలో ఈ ఘాతుకానికి పాల్పడుతూ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న గుగులోతురవీందర్‌పై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు లూంబ తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**జఫర్‌గడ్, డిసెంబరు25 ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలకు కొత్తరంగులతో లైటింగ్‌లు ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామంలో ఎంపీపీ రడపాక సుదర్శన్ ఇంటివద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేసి నిరుపేదలకు 50మందికి చీరలు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు అదేవిధంగా తిమ్మంపేట గ్రామంలోగల హేర్మోన్ గాస్పెల్ హాల్ నందు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రడపాక రైమాన్ మాజీ తమ్మడపల్లి ఐ గ్రామ విద్యాకమిటీ చైర్మన్ రడపాక రవి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కనకయ్య, యూత్ అధ్యక్షులు రడపాక సునీల్, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.



# స్పెషల్‌డ్రైవ్ పేరుతో అధిక ఫెనాల్టీలను ఆపాలి

**బచ్చన్నపేట, డిసెంబరు25 ప్రభాతవార్త :**

తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ బచ్చన్నపేట మండలకేంద్రంలో రవాణా రంగ కార్మికుల సమావేశంకు సందెల లక్ష్మణ్ అధ్యక్షత న జరిగింది. ఈసందర్భంగా సుంచు విజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రవాణారంగ కార్మికులకు నష్టదాయకమైన ఏ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయమని నిండు అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర సీఎం కేసీఆర్, ఎంవి యాక్ట్ 2019చట్టం రాకముందే 2017అక్టోబరులో జీవో ఎంఎస్‌నంబర్ 26న విడుదల చేసి 12పాయింట్ల పద్ధతిని అమలు చేసి వేలసంఖ్యలో లైసెన్సు లు రద్దుచేశారు. వందల సంఖ్యలో లైసెన్సు లు రద్దుచేశారు. వందల సంఖ్యలో కార్మికులను జైల్‌లో పెట్టారు. మళ్లీ ఒకరకంగా డ్రైవర్ వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్నటువంటి కుటుంబాలను ప్రభుత్వాలు స్పెషల్ డ్రైవ్ పేరుతో అధిక ఫెనాల్టీలను నిర్ణయించడం సరైన పద్ధతి కాదని, ప్రభుత్వాలు డ్రైవర్లసమస్యలను పరిష్కారం చేయకుండా కొత్తకొత్త జీవోలను తీసుకొస్తూ చిన్నకారణాలకు సిగ్నల్ దాటిన, ఓవర్‌లోడ్, వాహనం లైట్ వెలగకపోయినా, డ్రైవర్ యూనిపామ్ వేసుకోకపోయినా, లైసెన్స్ రెన్యువల్ లేకపోయినా, పిట్‌నెస్, ఇన్సూరెన్స్ రోడ్డు ట్యాక్సి లేకపోయినా, రోడ్డుపక్కన ఆటోలు నిలిపినా వేల రూపాయలుజరిమానాలు విధిస్తున్నారన్నారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది కానీ రోడ్లు విస్తరణ పెరగడంలేదని, రోడ్ల నియమాల గురించి ప్రజలకు, కార్మికులకు ఎలాంటి అవగాహన ప్రభుత్వం కల్పించడంలేదన్నారు. రహదారులపై ఎల్‌టర్న్, యూటర్న్, క్రాసింగ్ వద్ద డ్రైవర్‌కు అప్రమత్తం చేయడానికి ఎలాంటి గుర్తింపు బోర్డులు లేవు కానీ స్పెషల్‌డ్రైవ్‌తో అధికఫెనాల్టీలు వేయడం కోసం ప్రభుత్వం అతి ఉత్సాహం చూపుతు ందన్నారు. తక్షణ ఈ ఎంవియాక్టు చట్టాన్ని రద్దుచేయాలని, ప్రైవేటు ఫైనాన్స్ వేధింపులను ఆపాలని, అధికారుల వేధింపులను ఆపాలని, స్పెషల్‌డ్రైవ్‌తో అధిక ఫెనాల్టీలను తగ్గించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన రాజు, ఎద్దురమేష్, దాసారం భాస్కర్, బోలుగుల లక్ష్మణ్, పాకాల నర్సింలు, దేవరకొండ శ్రీను, పస్తం ఐలయ్య పాల్గొన్నారు.



# పాపులను కాపాడుటకు క్రీస్తు జన్మించాడు

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు25 ప్రభాతవార్త :**

క్రిస్మస్ పండుగు పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని నిర్మలమాత దేవాలయంలో ఆదివారం విచారణ గురువుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఫాతిమా మేరి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే రాజయ్య దంపతులు కుటుంబ సమేతంగా క్రీస్తు జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ లోక రక్షకుడుగా యేసు ప్రభువు పుట్టాడని తెలిపారు. యేసు పుట్టిన రోజు క్రిస్మస్‌అని, చనిపోయిన రోజును గుడ్‌ఫ్రైడే అని తిరిగి లేచినప్పుడు ఈస్టర్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. యేసు ప్రభువు ఆశీర్వాదం, అంబేద్కర్ వల్లనే తాను నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్‌కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ సుదర్శన్, సరిత బాలరాజు, స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గుర్రం రాజు, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండలపార్టీఅధ్యక్షులు మాచర్ల గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, బీఆర్ఎస్ జిల్లానాయకులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, లక్కాకుల జగన్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

## -మంగు జయప్రకాష్

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు25 ప్రభాతవార్త :**

తెలంగాణరాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడుగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మంగు జయప్రకాష్ ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కఉమార్, అలాగే ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన సంఘ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆవారి శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 24న జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన సంఘ 4వ మహాసభలలో జిల్లా మహాసభ జయప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వారు తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం జయప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యవర్గ కాలపరిమితి రెండేళ్లు మాత్రమే ఉంటుందన్నారు. తాను గత రెండున్నర దశాబ్దాలుగా యుటీఎఫ్‌లో కీలకపాత్ర పోషించానని, స్టేషన్ ఘన్ పూర్, జఫర్‌గడ్ మండలాల ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు జిల్లా కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని జయప్రకాష్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా జనగామ జిల్లా కార్యదర్శిగా పలుబా ధ్యతలు నిర్వ హించి యుటీఎఫ్ బలోపే తానికి ఎంతో కృషిచేయడం జరిగిందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా యుటీఎఫ్ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. జయప్రకాష్ ఎన్నికపట్ల స్టేషన్‌ఘన్‌పూర్ మండలం యుటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గజ్జెల్లి రాజు, తాళ్లపల్లి నీలకంఠం, జఫర్‌గడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరుకొప్పుల రాజు, భానుప్రకాష్, చిల్పూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూర్ణచందర్, రవికిరణ్ హర్షం వ్యక్తంచేశారు.



# పెళ్లికి నిరాకరించాడని యువతి ఆత్మహత్య

**జనగామ రూరల్, డిసెంబరు25 ప్రభాతవార్త :**

ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడన్న కారణంతో జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన యువతి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటన ఆదివారం జరిగింది. బాధిత యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చినఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వడ్లకొండ గ్రామంలోని గౌరగళ్ల యశోద-రమేష్ దంపతుల కుమార్తె కావేరి (19) ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజీలో డిగ్రీ మొదటిసంవత్సరం చదువుతుందని, షేర్‌లింకులో టెలికాలర్‌గా పార్ట్‌టైం జాబ్‌చేసుకుంటు వెంకిర్యాల గ్రామానికిచెందిన ఇరుగు అరవింద్ అనే యువకుడు ఇరువు గత కొన్నిరోజులుగా ప్రేమించుకుంటున్నారని తెలిపారు. అరవింద్ పెళ్లికి నిరాకరించడంతో గౌరగల్ల కావేరి మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆదివారం ఉదయం ఇంట్లోని సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని వెంకిర్యాలకు చెందిన అరవింద్ ఇంటిముందు వేసి ధర్నాచేశారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదుమేరకు జనగామ ఇన్‌స్పెక్టర్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు ప్రభుత్వ సెలవుకారణంగా ప్రజావాణి రద్దు

**జనగామ టౌన్, డిసెంబరు25 ప్రభాతవార్త :**

నేడు సోమవారం ప్రభుత్వ సెలవుదినం కారణంగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ సమస్యలపై కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు రావద్దని ఆయన పేర్కొన్నారు

# కాటారం వార్త

# మహేష్ మృతికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి

**-బాధిత కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇచ్చి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి -జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం -దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించే ప్రభుత్వ యంత్రాంగం వైద్యులను అందుబాటులో ఉంచుకోకపోవడం శోచనీయం -ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు -మహేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దిళ్ల**

మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ పోలీస్ ఈవెంట్స్‌లో పాల్గొని మృతి చెందడం బాధకరమని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మహాముత్తారంలో మహేష్ పార్థీవ దేహనికి నివాళులర్పించి అంతిమయాత్రలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పాల్గొన్నారు. గత 8సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక ఒకేసారి ఒక ప్రణాళిక లేకుండా ఉద్యోగాలు ప్రకటించడంతో మానసిక, శారీరక ఒత్తిడి కారణంగా మహేష్ మృతి చెందాడని శ్రీధర్‌బాబు ఆరోపించారు. ఎలాంటి జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నిమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన కూడా ఒకేసారి ఉద్యోగాలను విడుదల చేసి నిరుద్యోగులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించే పోలీస్ రిక్రూట్‌మెట్ కనీస బాధ్యతగా శారీరక దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించేటప్పుడు ఒక స్పెషలిస్ట్ డాక్టర్‌నీ అందుబాటులో ఉంచవలసిని బాధ్యత ప్రభుత్వం పైన ఉంది డాక్టర్‌లు అందుబాటులో ఉంటే మహేష్ మృతి చెందేవాడు కాదన్నారు. రిక్రూట్‌మెంట్ సెంటర్ నుండి ఉస్మానియా ఆస్పిటల్ వరకు తీసుకు వెళ్లకుండా అందుబాటులో ఉన్న సూపర్ స్పెషాలీటి హస్పటల్లో అనుభవజ్ఞులూన డాక్టర్‌ల దగ్గరికి తసీఉకుపోతే మహేష్ ప్రబతికే అవకాశం ఉండేదన్నారు. ఉస్మానియా హస్పిటల్‌లో వైద్యులు సరైన సమయంలో స్పందించలేదని మహేష్ సహచరులు చెబుతున్నారన్నారు. మహేష్ మృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల పోలీస్ శాఖ తీసుకున్న ఈవెంట్స్ కారణంగా చాలామందికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు ఈవెంట్స్‌లో అభ్యర్థులకు ఇబ్బం దులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యులను వెంటనే అందుబాటులో ఉంచుకొని ప్రత్యేక వైద్య సేవలందించడానికి ముందుండాలని, ఇలాంటి మహేష్‌లాంటి వాళ్లను కోల్పోకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక ఆశలతో ఏకైక కొడుకు ఉన్నతమైన చదవు చదివించి ఉద్యోగం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్న కన్న తలిదండ్రుల కల ప్రభుత్వ నిర్లక్ష్యంతో వృధా అయిపోయింది. లింగమల్ల మహేష్ మృతికి సంఘీబావంగా కాటారన సబ్ డివిజన్ ఐదు మండలాల యువకులు మహేష్ పరిచయం ఉన్నా లేకున్నా ఈవిధంగా చనిపోవడం బాధాకరమని ప్రభుత్వం వారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని సంఘీభావం తెలిపారు. మహేష్ మృతిపై ప్రభుత్వం విచారణ చేపించి బాధ్యులపై చర్యలు తసీఉకొని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్‌లో అంతకముందు 800మీటర్స్ ఉంటే ఇప్పుడు దాన్ని 1600మీటర్స్ పెంచి లాంగ్ జంప్‌ను కూడా పెంచి ఏరాష్ట్రంలో లేని కోలబద్దాలను పెంచి పోటీదారులను తగ్గించాలని చూస్తున్న తీరును పునరాలోచించుకోవాలని, బాధిత కుటుంబానికి 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## లింగమల్ల మహేష్ మృతి బాధాకరం..

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్**

**-మహేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఛైర్మన్**



మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం సింగిల్‌విండో డైరెక్టర్ లింగమల్ల చిన్నరాజయ్య కుమారుడు లింగమల్ల మహేష్ ఆకస్మికంగా మరణించడం బాధకరమని మహాముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. మహేష్ అంత్యక్రియిల్లో పాల్గొని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మహాముత్తారం సర్పంచ్ మందల లతరెడ్డి, మహాముత్తారం ఎంపిటీసీ శ్రీపతి సురేష్, రైతుబంధు మండల అధ్యక్షుడుఏ మార్క రాము గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లఉ వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల సమ్మక్క, రేగులగూడెం ఎంపిటీసీ లక్కిరెడ్డి నరసింహా రెడ్డి, బోర్లగూడెం ఎంపిటీసీ వసంత-రూపనాయక్, బిఆర్ఎస్‌మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జంతి వేడుకలు

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి ప్రధాన కూడలిలలో ఆదివారం మాజీ ప్రధాని, దివంగత నేత వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలను బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, నాయకులు గంట అంకయ్య, జిల్లాల శ్రీశైలం, షేక్ వస్తాద్, ఉడుముల వెంకట్ రెడ్డి, చీర్ల సంపత్ రెడ్డి, ఐటిపాముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్హార్‌రావులో..

మండలకేంద్రమైన తాడిచర్లలో బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు మల్కా మోహన్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధాని వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజేపి, బిజేవైఎం నాయకులు రాగం సతీష్, కోటగిరి శివ, కోట నరేష్, ఓదేలు, నిఖిల్, నిషాన్ పాష, రాజయ్య, దేవేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**

మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పోలీస్ ఈవెంట్స్‌లో పాల్గొని అస్వస్థకు గురై మరణించిన మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తరోకో నిర్వహించారు. మహేష్ మృతి బాధకరమని, బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేస్తుండడంతో పోలీసులు సమాచారం అందుకొని ధర్నా వద్దకు చేరుకొని ధర్నాను విరమింపజేశారు. ఈధర్నాలో కాంగ్రెస్, బిజేపి, బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.



## కాటారం షాలేమ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని షాలేము చర్చిలో ఆదివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఏసుక్రీస్తు దేవుడు ఈలోకంలోకి మానవ రూపంలో జన్మించి ప్రజల పాపాలు తొలగించడానికి పుట్టి ప్రజల శాంతి కోరుకున్నాడని, చివరికి ప్రజల కొరకు మరణించాడని ఈసందర్భంగా పాస్టర్ కోటేశు దైవ సందేశం వినిపించారు. ఈకార్యక్రమంలో చర్చి సెక్రటరీ దుప్పటి ప్రవీన్, కమిటీ సభ్యులు బొడ్డు సామెల్, ఖమ్మంపల్లి ప్రభుదాస్, గుగులోతు సామల నాయక్, పోరిక గాబ్రియేల్, బౌతు రాజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రమేష్

మల్హార్‌రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లింగన్నపేట రమేష్ నియామకం అయ్యారు. ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు ఆదేశాల మేరకు ఆదివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా లింగన్నపేట రమేష్, ఉపాధ్యక్షునిగా పెరుక సురేష్, ప్రధాన కార్యదర్శిగా చింతల మల్లేష్, కోశాధికారిగా మేకల హరికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా పులిగంటి సంతోష్, సలహాదారులుగా లింగన్నపేట చైతన్య, కార్యవర్గ సభ్యులుగా పుల్లె మహేష్, నవీన్, చింతల మహేష్, రమేష్ ఎన్నికయ్యారు.

# వైస్ ప్రసిడెంట్ పదవికి పెరుగుతున్న పోటీ

**◆నాకు అంటే నాకు కావాలంటున్న నాయకులు ◆ఆ పదవికి నాకు అర్హత ఉందంటూ ప్రచారం ◆ పదవి కోసం పలువురు ప్రయత్నాలు**

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ పదవి కోసం రోజు రోజుకు పోటీ పెరుగుతున్నది. అట్టి పదవి నాకు అంటే నాకు వస్తుందంటూ కొంత మంది నాయకులు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ప్రచారం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా ఏకతాటి మీద గల నాయకులు, కార్యకర్తలు వైస్ ప్రసిడెంట్ విషయంలో చీలికలుగా మారి వారి వారి నాయకుల కోసం రోజు చర్చించుకోవటం సాగుతున్నది. భూపాలపల్లి వైస్ పదవికి నేనంటే నేను అంటూ అర్హత కలిగిన వాడినని తమ క్యాడర్ వద్ద చర్చించుకోవటం గత 10 రోజులుగా నడుస్తున్న వ్యవహారం. వైస్ ప్రసిడెంట్ పదవి కోసం కొంత మంది నాయకులు గనుల వద్ద కార్మికులను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరి కొందరు తమ పదవి కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటూ తమకు వచ్చేలా చూడాలని వారి గాడ్‌ఫాదర్‌ల వద్ద విన్నపాలు చేసుకుంటున్నారు. మరి కొందరు పార్టీ, యూనియన్ కోసం క్రీయాశీలకంగా పనిచేస్తున్నందున తనకు ఆ పదవి వస్తుందని భావిస్తున్నారు. వైస్ ప్రసిడెంట్ పదవి నాకు అంటే నాకు వస్తుందని, నాకు మాత్రమే యూనియన్‌ను నడిపే సత్తా ఉందని పేర్కొంటూ అప్పుడే పైరవీల జోరు సాగిస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో గనులు, డిపార్ట్‌మెంట్‌లు, కార్మిక వాడలు, నలుగురు కార్మికులు ఒక్క చోట ఉన్న ప్రదేశంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జోరుగా సాగుతున్నది. అంతటితో ఆగకుండా కొంత మంది కులాల సమీకరణతో మాకు అంటే మాకు పదవిని కేటాయిస్తే రానున్న రోజులలో భూపాలపల్లి ఏరియాను దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ విషయంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. పలు గ్రూప్‌లలో పోస్టింగ్‌లు పెడుతూ తమకు అంటే తమకు అని తమకు తామే పదవి వస్తుందని భ్రాంతి పడుతున్నారు. మరి కొంత మంది మరో మాజీ వైస్ ప్రసిడెంట్‌కు పదవి ఇవ్వాలని మద్దతు కూడబెడుతున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో కొక్కుల తిరుపతి కొనసాగగా డిసెంబర్ మొదటి వారంలో అనారోగ్యంతో మృతి చెందగా అట్టి పోస్టు ఖాళీ అయింది. పోస్టు ఖాళీ అయి కొద్ది రోజులు గడిచినప్పటికి పదవిపై ఆశలు పెట్టుకున్న వారంతా అట్టి పదవిని సొంతం చేసుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. కొక్కుల తిరుపతి మరణానంతరం ఖాళీ అయిన పదవిని యూనియన్‌కు చెందిన అధిష్టానంతో పాటు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సలహా మేరకు నియామకం జరిగే అవకాశముంది. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎంఎల్ఎ టీబీజీకేఎస్ బ్రాంచీ కమిటీలో ఎటువంటి చీలికలు రాకుండా ఉండటం కోసం కొంత మందితో కమిటీని వేసినట్లు ప్రచారం సాగుతున్నది. అయినప్పటికి పదవి కోసం ఆశ పడుతున్న వారంతా ఎవరికి వారే తమ ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా రత్నం సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మాజీ వైస్ ప్రసిడెంట్‌గా కొనసాగిన బడితెల సమ్మయ్య, సీనియర్ నాయకుడు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య పేర్లు వినపడుతున్నాయి. అదే విధంగా ఎస్సీ వర్గానికి చెందిన గొడిప చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్టీ వర్గం నుండి ప్రేంసింగ్ పేర్లు ఉపాధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు కార్మిక వర్గాల నుండి విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా మాజీ వైస్ ప్రసిడెంట్‌గా గతంలో పనిచేసిన బడితెల సమ్మయ్య గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ, యూనియన్ ఆవిర్భావం నుండి క్రీయాశీలకంగా పనిచేయటంతో పాటు ఎటు వంటి స్వార్థం లేకుండా పనిచేశానని, పార్టీలో 2001 నుండి, యూనియన్‌లో 2003 నుండి పనిచేసి గనుల వద్ద టీబీజీకేఎస్ జండాలను రెపరెపలాడించానని, గతంలో వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన అనుభవంను యూనియన్ పరిగణలోకి తీసుకుంటుందని భరోసాగా ఉన్నారు. కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య సైతం పదవిని ఆశిస్తుండగా తెలంగాణ ఉద్యమంతో పాటు ట్రేడ్ యూనియన్‌లో పనిచేసిన అనుభవంను యూనియన్ పరిశీలించాలని కోరుతున్నారు. ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్, టీబీజీకేఎస్‌లో చేరిన రత్నం సమ్మిరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డిలు చేరగా వారు సైతం ఎంఎల్ఎ నుండి వచ్చే ప్రకటన కోసం వేచి చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గంకు చెందిన వారు వారి పదవి కోసం వారి పోరాటం సాగిస్తున్నారు. పార్టీ, యూనియన్‌కు చెందిన వారిని కలుస్తూ తమ వర్గంకు కేటాయించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా స్థానిక ఎంఎల్ఎ మాత్రం ఆరుగురితో కమిటీని వేయనున్నట్లు ఆదివారం విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. మరి కొద్ది రోజులలో ఈ సమస్యకు ఫుల్‌స్టాఫ్ పడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చీలలో జరిగిన వేడుకల్లో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్



కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు కళ్లెపు రఘుపతి రావు, గండ్రహరీష్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## వేతన ఒప్పందం కొరకు సమ్మె చేయడానికి సిద్ధం

**=బిఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి**

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పంద సాధన కోసం సమ్మె చేయటానికి బిఎంఎస్ సిద్ధంగా ఉందని ఆ సంఘం జాతీయ బొగ్గు గనుల ఇంచార్జ్, జేబీసీసీఐ మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సుభాస్‌కాలనీ సింగరేణి కమ్యూనిటి హాల్‌లో ఆదివారం బిఎంఎస్ ఆద్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటివల సింగరేణి సంస్థ ఒక ప్రకటన విడుదల చేయటం జరిగిందని, గతంలో సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను అదిగమించుటకు సింగరేణి కార్మికులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించటం జరిగిందని, అదే తరుణంలో సింగరేణికి ప్రభుత్వం నుండి రావల్సిన బకాయిలు 24 వేల కోట్ల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావల్సిన బకాయిలను సింగరేణి సంస్థ రాబట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జేబిసిసిఐ సమావేశంలో 11వ వేతన ఒప్పందంలో 28 శాతానికి తగ్గకుండా పెంచాలని డిమాండ్ చేయగా కేంద్ర ప్రభుత్వం, కోలిండియా యాజమాన్యం కేవలం 10 శాతం మాత్రమే వేతన సవరణ చేస్తామని ప్రకటించటం జరిగిందని అన్నారు. గత నెలలో జరిగిన సమావేశంను బిఎంఎస్ బహిష్కరించిందని, దీంతో డిసెంబర్ 9న దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కోలిండియా, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి పెంచటం కోసం కేంద్ర మంత్రిని కలసి వివరించగా త్వరిత గతిన వేతన ఒప్పందం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వటం జరిగిందని హామీ ఇచ్చారన్నారు. మెరుగైన వేతన సవరణ జరిపే విషయంలో జనవరి 7న రాంచీలో జాతీయ కార్మిక సంఘాల సమ్మెళనం నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భవిష్యత్ కార్యాచరణ రూపొందించటం జరుగుతుందని వెల్లడించారు. సింగరేణిలో ఇప్పటి వరకు ఐదుగురు కార్మికులు తమ ప్రాణా



లు కోల్పోవటం బాదాకరమని, అదే విధంగా ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ధన్‌బాద్ లోని కార్యాలయంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, ఇందులో రూ. 720 కోట్ల కుంభకోణం జరిగిందని ఈవిషయంలో పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా ప్రవేటీకరణ వైపు పయనిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర నాయకులు మాదవనాయక్, యాదగిరి సత్తయ్య, రమాకాంత్, పవన్‌కుమార్, పేరం రమేష్, బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, నాయకులు సుజేందర్, రేణుకుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, బోయిన వెంకటస్వామి, బత్తుల స్వామి, ఆర్ జనార్ధన్, ఒరం లక్ష్మణ్, కొత్తూరి మల్లేష్, కటకం శ్రీనివాస్, నారాయణ, సాగర్, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రైతుబందుకు దరఖాస్తు చేసుకోవాలి

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అముల చేస్తున్న రైతుబందు పధకం కోసం రైతులు ధరఖాస్తు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి 2022 సంవత్సరంలో యాసంగి కోసం 10వ విడత డిసెంబర్ 28 నుంచి అమలు చేయాలని సీఎం కేసిఆర్ నిర్ణయించటం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా రైతుల ఖాతాలో ఎకరాకు రూ. 5 వేల చొప్పున రైతుబంధు డబ్బులు ఆయా రైతుల ఖాతాలో రూ. 116.55 కోట్లు జమ చేయటం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 114734 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులకు అందులో 107248 మంది రైతులకు వానాకాలంలో డబ్బులు చెల్లించటం జరిగిందని, వీరందరికి ఈ సీజన్‌లో డబ్బులు ఆయా ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ సీజన్‌లో కొత్తగా 2821 మంది కొత్త పాస్‌బుక్‌లు పొంది ఉన్నారని, అందులో 472 మంది రైతులు తమ బ్యాంకు వివరాలు ఇప్పటి వరకు అందజేయలేదన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3917 మంది రైతులు వివరాలు చెల్లించనందున పెండింగ్‌లో ఉన్నందున ఆయా మండలాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులకు జనవరి 7లోపు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ జిరాక్స్ కాపీలను స్వయంగా అందజేసి నమోదు చేసుకోవాలని కోరారు.

## నూతనంగా ఎన్నికైన సేవాలాల్ సేన కార్యవర్గం

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ భూక్య సురేష్ ఆద్వర్యంలో నూతన కమిటీ ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికయింది. సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ వాలునాయక్, ఉపాధ్యక్షులుగా నంగావత్ నానునాయక్, లావుడ్యా కిషన్‌నాయక్, జిల్లా కార్యదర్శులుగా హట్కరి కిషన్‌నాయక్, జాటోత్ వసంత్‌నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అంగోత్ శారద, మహిళా ప్రధాన కార్యదర్శిగా జాడీ కీర్తిబాయ్, ఉపాధ్యక్షురాలిగా బోడ పద్మ, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా లావుడ్య శ్రీధర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా మహేశ్వర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా లావుడ్య గోపాల్‌నాయక్, విద్యార్థి విభాగం కార్యదర్శిగా అజ్మీర భాస్కర్‌నాయక్, యువసేన అధ్యక్షుడుగా లావుడ్య సతీష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా పాల్యా సతీష్‌నాయక్ ఎన్నికయ్యారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీఎస్సార్



**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

పవిత్ర క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు భూపాలపల్లి పట్టణంలో పాల్గొన్నారు. పట్టణంలోని మంజూర్‌నగర్, సిఆర్‌నగర్, శాంతినగర్, గాంధీనగర్, రాంనగర్, జవహర్‌నగర్ కాలనీలలో గల చర్చీలలో పాల్గొని పాస్టర్‌లతో కలసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో నాయకులు దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, బట్టుకర్ణాకర్, కల్వల రాజయ్య, మహేందర్, హఫీజ్, పృధ్వీ, తిరుపతి, అరుణ్, చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని మతోన్మాదుల నుండి రక్షించుకుందాం

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

*మహబూబాబాద్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*

దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ముసుగులో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్రలు పన్నుతున్నదని ఇలాంటి సమయంలో రక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో సంఘం ఆధ్వర్యంలో మను సంస్కృతి ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానసిక చట్టాలు మూడువేల ఏళ్లుగా పరోక్షంగా మనుష్యుల మధ్య కలహాలు, అంతరాలు సృష్టించి మను సంస్కృతి, మెజారిటీ ప్రజలకు ప్రకృతి సహజ సిద్ధ వనరులను దూరం చేయడానికి కర్మసూచారం అంటూ నమ్మించడానికి నేటికీ అనేక అసమానులు పాలకులుగా వ్యవహరిస్తున్నారన్నారు. చదువు, భూమి, ఆభరణాలు, ఆయుధాలు, అధికారాలు కొద్ది మంది చేతుల్లో మెజార్టీ ప్రజలకు నిషేధించిన తప్పుడు దోపిడీ సిద్ధాంతం మనుస్మృతి అని అన్నారు. ఈ రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నమల కిరణ్ కుమార్, మందుల మహేందర్, యాకయ్య, శ్రీనివాస్, పులిపాక నాగరాజు, గణేష్, అనిల్, చారి, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*

1978–83 సంవత్సరానికి చెందిన శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం నిర్వహించడమైనది. దాదాపు 40 సం॥ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఆనాడు చదువు చెప్పిన గురువులైన కనకయ్య, మహేందర్, పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథం కుమారుడు దేవేందర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది. క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యతనిచ్చిన చదువులను అందించినటువంటి ఆనాటి విద్యా వ్యవస్థ, గురువులను కొనియాడడం జరిగింది. చాలారోజుల తర్వాత కలుసుకున్న టువంటి మిత్రులు ఇకనుండి ఆత్మీయ భావంతో కష్టసుఖాలలో అందరం పాలుపంచుకుందామని అనుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి మనస్సుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జీవిల్, ఆర్. బాలరాజు, శ్రీనివాస్, శివకుమార్, ప్రవీణ్, కిరణ్, కిషోర్, అశోక్, శ్రీపాల్, శేషాద్రి, జనార్ధన్, నర్సింగరావు, రాధిక, నాగరత్నం, రెడ్డి, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, అనిత రెడ్డి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# బాబాగుట్ట ట్యాంకు ద్వారా ప్రజలకు నీరందించాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*

గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వాలు బాబాగుట్టపై వాటర్ ట్యాంకు నిర్మాణం చేయడం జరిగిందని, అది ఇప్పుడు పూర్తిగా ఉపయోగంలో లేకుండి ఉత్సవ విగ్రహంలా ఉందని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాబా గుట్టపై ఉన్న వాటర్ ట్యాంకును నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 సం॥ల క్రితం 50 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును పరిసర ప్రాంత ప్రజలకు నిరుపయోగంగా ఉందని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని పట్టణ ప్రజలకు వాటర్ ట్యాంకు ద్వారా నీరు సరఫరా చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, నాగెల్లి యాకమ్మ, ఎర్రోజు పద్మ, హట్య, వీరమ్మ, హోలి, సునిత, వీరేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే శంకర్ నాయక్ కోసం ప్రత్యేక ప్రార్థన

*మహబూబాబాద్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*

పట్టణంలోని పత్తిపాక రోడ్డులోన 20 వార్డులో హోసన్నా మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పట్టణ జనరల్ సెక్రటరీ రామరాజు యాకన్న మాట్లాడుతూ మానుకోట అభివృద్ధి కోసం నిర్విరామ+ంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ నాయకత్వం పటిష్టపరుచుకుంటూ ముందుకు సాగాలని క్రిస్టస్ పర్వదినాన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మూడవసారి ప్రజల మన్ననలు పొంది తిరుగులేని విజయం సాధించి మెడికల్ కళాశాల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆవిష్కరణ ఆయన రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచాయన్నారు.




# ఘనంగా భక్తిశ్రద్ధలతో క్రిస్మమస్ వేడుకలు

*గార్ల, డిసెంబర్25 (ప్రభాతవార్త):*

సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో ఏసుక్రీస్తు భక్తులు ఆదివారం మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని గార్ల, జీవంచిపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయకపురం, ముల్కనూరు, సీతంపేట, వివిధ గ్రామాలలోని ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతెకోస్తు, చర్చిలలో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ లలోని చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో సర్వలోక రక్షకుడు, శాంతి మార్గదర్శకుడు ఏసుక్రీస్తును భక్తిగా ప్రార్థనలతో వేడుకున్నారు. ఆయా చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ త్యాగం యేసు జీవితం అందరికి బోధపడేలా చేసిందని సూచించారు. సర్వలోక రక్షకుడు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని, ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఆయన జీవితం ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని అన్నారు. అనంతరం హిందు, ముస్లిం సహోదరులతో మేరీక్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. ఈకార్యక్రమంలో ఆయా చర్చిలకు చెందిన ఫాస్టర్ల జాన్‌పాల్, జోసఫ్, థామ్సన్, మతబోధకులు, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# రైతు బంధు కొరకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి బోడా వీరాసింగ్**

*మరిపెడ, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*



రైతుబంధు యాసంగి 2022–23 సంవత్సరానికి సంబంధించిన కొత్తగా పట్టాదారు పుస్తకాలు పొందిన రైతులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బోడా వీరాసింగ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రైతుబంధుకు ధరఖాస్తు చేయువారు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సులను మండలంలోని వివిధ గ్రామాల ఏఈవోలకు అందచేయాలని కోరారు. జనవరి 7 లోగా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోనివారికి బ్యాంకు ఖాతాలో నగదు జమ కావన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కన్నుల పండువగా శ్రీపుష్పయాగం

*గార్ల, డిసెంబర్25 (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 21రకాల తీరొక్క పుష్పాలతో శ్రీలక్ష్మీనారాయణ స్వామి,గోదాదేవిలకు శ్రీపుష్పయాగం కన్నుల పండువగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్స వాలను



పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వంశపారంపర్య అర్చకులు కాందారి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా స్వామివారికి, గోదాదేవి అమ్మవారికి అభిషేకం జరిపించి, నూతన పట్టు వస్త్రాలు సమర్పించి, గజపూల మాలలతో ఘనంగా అలంకరించారు. మేళతాళాలు, వేదమంత్రోత్స రణాలు, భక్తుల జయ, జయ ధ్వానాలతో పూజామండపంనకు వేంచేపుచేసినారు. ఈసందర్భంగా విష్ణు సహస్రనామార్చన, విష్ణు సహస్ర నామస్తోత్రములు, గోదా, విష్ణు, లక్ష్మీ అష్టోత్తరాలతో, గోవింద నామార్చనలతో, గోవింద నామాలు భక్తులు భక్తిగా పఠించారు. 51కేజీల 21 వివిధ రకాల పూలతో స్వామివారి, అమ్మవారి వద్ద ఓంకారం, స్వస్తిక్, ఆకారాలలో పూలను పేర్చడం జరిగి ంది. ఈపుష్ప యాగంలో భక్తులు పుల్లఖండం వేణుగోపాల్ కవిత, పుల్లఖ ండం సతీష్ ఉమా, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, పుల్లఖండం కనకశేఖరం ప్రవీణ, పుల్లఖండం రాజయ్య పార్వతి, అత్తులూరి సత్యం రమాదేవి, కొండ్లె నర్సింహరావు మణిమాల, పుల్లఖండం శ్రీనివాస్ లక్ష్మీ, మాళోత్ రాములు మాణిక్యమ్మ, పబ్బిశెట్టి కళ్యాణి సునిత, పుల్లఖండం శ్రీనివాస్ గుప్తా రజిని, అత్తులూరి భాస్కర్ కళావతి, కందునూరి ఉపేందర్ అరుణ, పర్చూరి కుటుంబరావు కనకమ్మ, దంపతులు శ్రీపుష్పయాగంలో పాల్గొని భక్తిగా పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, జక్కుల పాండురంగారావు, తదితరులున్నారు.

## సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు

**నెల్లికుదురు,డిసెంబర్ 25,ప్రభాతవార్త**

పాపులను క్షమించి,సర్వలోక రక్షణకోసం వెలిసిన దేవప్రభువే ఏసుప్రభువని ఫాస్టర్ కె విక్టర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్టిష్టు చర్చితో పాటు మండల కేంద్రంలోని సిఎస్ఐ,హెబ్రోను,సెక్రెట్‌హార్టులతో అదే విదంగా మండలంలోని వావిలాల చర్చులో,ఎర్రబెల్లిగూడెం బేతెలు ప్రార్ధన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల ఎంపీటీసిల ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ పాల్గొని ఉపన్యసించారు. ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్భంగా మండల కేంద్రంలోని అయా చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిదులుగా విచ్చేసి క్రిస్మస్‌కేక్‌ను కట్‌చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..ప్రపంచంలో ఎక్కువ మంది నిర్వహించు కునే పండుగల్లో క్రిస్మస్ మాత్రమేనన్నారు.క్రీస్తు పుట్టినరోజున ఈ క్రిస్మస్ పండుగ నిర్వహించుకుంటామన్నారు. ఏసుక్రిస్తు డిసెంబర్ 24 తెల్లారు ఝూమున పశువుల పాకలో జన్మించాడని అందుకే డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను క్రిస్టియన్లు నిర్వహించుకుంటారన్నారు.అయా చర్చిల్లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల కార్యక్రమాల్లో జడ్పిటిసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాధగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, గుండా వెంకన్న,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,చర్చు పాధర్ రాజేం ద్రప్రసాద్,బిట్ల లక్ష్మయ్య, చర్చి అధ్యక్షులు అబ్రహం,దద్దు మహేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో....**

నర్సింహులపేట : మండలంలో క్రిస్మస్ వేడుకలను మండలంలోని పెద్దనాగారం,కౌంసల్యదేవిపల్లి, ఎర్రచక్రతండా, వంతడుపల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చర్చిలో ప్రభుచరణ్ ఆధ్వర్యంలో వృద్దులు, నిరుపేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల చేత ఏర్పాటు చేసిన నృత్యాలు,ఆటపాటలు ఆకట్టుకున్నాయి.



## అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

### పూర్వ విద్యార్థులచే గురుపూజోత్సవం

**నెల్లికుదురు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధుస్మృతులేనని, ఎప్పటికి మరువలేనివి 42సంవత్సరాల సుధీర్ఘ విరామం తరువాత 1979..80వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న అనాటి విద్యార్థులు ఈనాటి ప్రముఖులు అన్నారు. ఆదివారం నెల్లికుదురులో గత 42 సంవత్సరాల క్రితం చదువుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులచే గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసుకుని, ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి బాల్య మిత్రుల అపూర్వ కలయికతో వేధికపై వారివారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనాటి మరపురాని మధురమైన సంఘటనలు,చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా,సంతోషంగా గడిపారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించుకుని గురుపూజోత్సవంను నిర్వహించుకున్నారు.42 సంవత్సరాల క్రితంపు పూర్వ విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడంతో వారివారి కుటుంబ సభ్యులతో హాజరై ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని సరదాగా గడిపారు. కార్యక్రమం అనంతరం సరదాగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించి, గ్రూఫ్ పోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలను పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులతోపాటు పూర్వ విద్యార్థులు నగేష్ కుమార్, డివిఆర్‌డి స్వామి, బొల్లం ఈశ్వర్, బేతు సుధాకర్, గొట్టిముక్కుల గోపాల్‌రెడ్డి, వజ్జల యాదగిరి,చిర్ర వెంకన్న, సూరయ్య, రాములు, యదుభూషన్‌రెడ్డి, యాకయ్య, సంపత్‌కుమార్, నరసింహాస్వామి, ఆస్మతార,జ్యోతి, ఉమ, నిర్మలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.....**

నర్సింహులపేట : చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివని పూర్వ విద్యార్థులు తమతమ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 1980..81బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి విద్యాబుద్దులు చెప్పిన గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచినీళ్ళ సత్యనారాయణరెడ్డి, గందసిరి వెంకన్న, సలీం, రాంమూర్తి, సోమేశ్వర్, వెంకన్న, శ్రీశైలం పాల్గొన్నారు.



## మచ్చ లేని నాయకుడు మాజీ ప్రధాని వాజ్‌పేయ్

**దంతాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

దేశంలో టెలికాం రంగంతో పాటు ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్లు సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల శాఖ ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో మోడీ ప్రభుత్వం, వాజ్‌పేయ్ చూపించిన బాటలోనే పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సందేళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, నాయకులు చింత శివకుమార్, అల్లం సాయికుమార్, సారెడ్డి రాణిరెడ్డి, చిన్నాల ప్రవీణ్, భిక్షపతి, శ్రీనివాస్, లింగయ్య, పాల్గొన్నారు.



## కురుమ కులస్థులు రాజకీయంగా ఎదగాలి

### కే.వై.సి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొండె శ్రీకాంత్ కురుమ

**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

కురుమ కులస్థులు రాజకీయంగా ఎదగాలని కేవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొండె శ్రీకాంత్ కురుమ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి గుంటి దేవెందర్ కురుమ అధ్యక్షతన కురుమ యువత సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ కురుమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కురుమ యువతను ఐకమత్యం చేయడం కోసం కురుమ యువ చైతన్య సమితి జిల్లా, మండల, గ్రామ కమిటీలు వేస్తున్నాని తెలిపారు. కురుమ కులస్థులు విద్య, రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగాలని ఆయన పిలుపునిచ్చారు. కురుమ యువ చైతన్య సమితి ములుగు జిల్లా నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు మేకల మహేందర్ కురుమ, అధ్యక్షులుగా గోవిందు రాజ్ కుమార్ కురుమ, ప్రధాన కార్యదర్శి గా గొర్రెకుంట హుసేన్ కురుమ, ఉపాధ్యక్షులుగా నరిగే సంపత్ కురుమ, అన్న తిరుపతి కురుమ, సలహాదారునిగా శ్యామల రమేష్ కురుమ, అన్న నడిపి రవి కురుమ, కంకల రమేష్ కురుమ, కోశాధికారి బొప్పానపల్లి సంపత్ కురుమ, కోశాధికారి బొప్పనపల్లి సంపత్ కురుమ, ప్రచారకార్యదర్శి గొర్రెకుంట ఉదయ్ కురుమ, మీడియా ఇంచార్జీ కోరె అరవింద్ కురుమ, కార్యదర్శులుగా బుడిమె సదయ్య కురుమ, గోగుల సురేష్ కురుమ, దూడల రమేష్ కురుమ, కంచ రమేష్ కురుమ, యారా సుమన్ కురుమ, కంచు రవి కురుమ, సహాయ కార్యదర్శులుగా కోరె సుమన్, రాస సురేందర్ కురుమ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కోశాధికారి మిర్యాల వనీన్ కురుమ, రాష్ట్ర కో ఆర్డినేటర్ అమృత అశోక్ కురుమ, రాష్ట్ర కార్యదర్శిలు కొత్తూరి చంద్రమౌళి కురుమ, దయ్యాల శ్రీనివాస్ కురుమ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోవిందుల ఎల్లస్వామి కురుమ, హన్మకొండ జిల్లా నాయకులు బాగోతుల సతీష్ కురుమ, ములుగు జిల్లా కురుమలు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## మేడారం భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...!!

**-సమ్మక్క గద్దపై టార్బిన్ లేకా ఎండలో భక్తుల అవస్థలు**

**-త్రాగునీరు లేక దాహంతో అలమటిస్తున్న భక్తులు**

**-పూజర్ల సూచనలు పట్టించుకోవాలి**

**-మినీ జాతర ఇంకా మూపై రోజులే మిగిలింది**

**-ఏర్పట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు**

**-మీని జాతరపై సమీక్ష సమావేశం మళ్లీ ఎప్పుడో**

**తాడ్వాయి ప్రభాతవార్త:**

మేడారం వచ్చే భక్తులకు సౌకర్యలు ఏర్పాటు చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటిడిఏ పీఓ గత సమీక్షలో ఆదేశించారు. అయినప్పటికి ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. సమ్మక్క గద్దపై టార్బిన్ లేక పోవడంతో ఎండలో భక్తులు అవస్థలు పడుతు మొక్కులు సమర్పించుకుంటున్నారు. ఆదివారం రోజున లక్షకిపైగా భక్తులు మేడారాన్ని సందర్శించారు. గద్దలపై కిక్కురుసుకుపోయారు. త్రాగునీరు ఏర్పాటు చేయలేకపోవడంతో భక్తులు దాహంతో అలమటించారు. ఇదీ ఇలా ఉండగా దేవతల గద్దల ఆవరణలో చేపట్టావల్సిన పనులు హుండిల లెక్కింపు సమయంలో పూజర్ల సూచనలను పట్టించుకోవాలన్నారు. మీని జాతర ఇంకా మూప్పై రోజులే మిగిలింది. ఫిబ్రవరి 1,2,3,4 రోజులపాటు పౌర్ణమిని పురస్కరించుకుని పండుగను నిర్వహిస్తారు. ముహుర్తం ముంచుకువచ్చిన పలు శాఖల అధికారులు మాత్రం మేడారం వైపు చూడడం లేదు. పనులు చేపట్టాకపోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. జాతర ఏర్పట్లపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మీని జాతరపై రెండ విడత నిర్వహించావల్సిన సమీక్ష సమావేశం ఎప్పుడో అని ఎదురుచూస్తున్నారు. కనీసం ఈసారైన నిర్వహించే సమీక్షలో పనులపై శ్రద్ధ చూస్తారని భక్తులంటున్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా చర్చిలకు తరలివెళ్లిన



క్రిస్టియన్ సోదర కుటుంబాలు అక్కడి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రతే ్యక ప్రార్థనలు జరిపారు. గూడూరులోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా మండలంలని పలు చర్చిలను సందర్శించిన జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను ఈ సందర్భంగా ఆయన క్రిస్టియన్ కుటుంబాల వారికి అందజేసారు. ఈ కార్యక్రమాల్లో వైస్‌ఎంపిపి ఆరె వీరన్నతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ జయంతి

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారివాజ్‌పేయ్ జయంతిని బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 25ను సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచ పటంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన ఘనత వాజ్‌పేయిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చెల్పూరి వెంకన్న, ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబుతో పాటు శ్రీశైలం, మల్లయ్య, లక్ష్మణ్, నాగరాజు, ధనమ్మ, రాజు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ మండల అధ్యక్షుడిగా రామకృష్ణ

*కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*





గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో నిర్వహించారు. ఈ ఎన్నికలో మండలశాఖ నూతన అధ్యక్షుడిగా కన్నెబోయిన రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తండ మహేష్, ఉపాధ్యక్షులుగా గంద్రకోటి సూరయ్య, యసళ్ల ఎల్లయ్య, రాజబోయిన వెంకన్న, సహాయ కార్యదర్శులుగా కొల్లూరి మధుకర్, మధుగిరి కట్టయ్య, సలహాదారులుగా ఎలగలబోయిన అనిల్, మార్గ రాంబాబు, బోల్ల ముత్తయ్య, నానబాల అశోక్, పయ్యావుల యాకయ్య, కోశాధికారిగా బండి సంతోష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలపై జిఎంపిఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు

## పాప పరిహారం కోసం రక్తం చిందించిన యేసు

*కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మానవుల పాపపరిహారార్థమై యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించాడని



అగాపే ఫుల్‌గాస్పల్ చర్చి పాస్టర్ పిల్లి కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న ఈ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసారు. పలు ప్రాంతాల నుండి విచ్చేసిన క్రీస్తు భక్తులందరూ పాటలు పాడి ప్రభువును కీర్తి ంచారు. నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డోలి రాములు, చేతి సతీష్, మదు, వెంకటేష్, ఏకాంబరం, ప్రశాంత్, కరుణాకర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సి భవనానికి ప్రహరి నిర్మించాలి

*కేసముద్రం,(ఇనుగుర్తి) డిసెంబర్ 25, ప్రభాతవార్త*

ఇనుగుర్తి మండల కేం ద్రంలోని పిహెచ్‌సి భవనానికి ప్రహారిగోడ ఏర్పాటు చేయాలని ఆ ఆసుపత్రి వర్గాలు విజ్ఞప్తి చేసాయి. ఈమేరకు



ఎఎన్ఎం కవిత రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేసారు. పిహెచ్‌సి భవనం చుట్టూ మొరం పోసి చదను చేయించాలని కూడా విజ్ఞప్తి చేసారు. దీనిపై స్పందించిన ఎంపి రవిచంద్ర మొరం పోసి చదును చేసే పనులు వెంటనే చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రహరీగోడ నిర్మాణ పనులను మంజూరు చేయాలని వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను ఎంపి కోరారు. అవసరమైతే ఎంపి నిధుల నుండి నిర్మాణ వ్యయాన్ని భరిస్తామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, వార్డు సభ్యుడు సత్తూరి యాదగిరి ఉన్నారు.





## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జడ్పీ చైర్మన్

*వెంకటాపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

రామప్ప లింగేశ్వర స్వామిని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదివారం పార్టీ వర్గాలతో కలిసి దర్శించుకున్నారు. ఈ నెల 28 తారీఖున



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్పకు వస్తున్న సందర్భంగా దేవాలయం అభివృద్ధి పనులను, హెలీప్యాడ్ నిర్మాణం ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అధ్యక్షతన దేవాయలం నలుమూలల తిరిగి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, పాలంపేట సర్పంచ్ డోలి శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బెతెల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

*జనగామటౌన్, డిసెంబరు25 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని బెతెల్ బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చర్చిలో ఫాస్టర్ రెవెరెండ్ డాక్టర్ నల్ల జాన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల రోజ్ అరుణ జాన్, నిర్మల రాములు, మిద్దెపాక స్టాలిన్, తాల్క లక్ష్మణ్, టి.భాస్కర్, జి.తబిత, పి.విమల, జె.దేవేంద్ర, పి.విక్టోరియా, ఎస్, ప్రభావతి, సుద్దాల కుమారస్వామి, బి.హరీష్, జి.దిలీప్, జి.దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఆదుకోవాలి

### పెంచిన వేతనాల జీవోను విడుదల చేయాలి

### జనవరి 3న ధర్నాను విజయవంతం చేయాలి

### సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ సమావేశం సామల రమ అధ్యక్షతన డీఈఓ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా పాఠశాలలలో మధ్యాహ్న భోజన వంట చేస్తున్న కార్మికులకు కేవలం 1000 రూపాయలు మాత్రమే వేతనం అందిస్తూ శ్రమ దోపిడికి గురిచేస్తున్నారని అన్నారు. 2022 మార్చిలో ముఖ్యమంత్రి కేసిఆర్ వేతనాలు రూ. 3 వేలకు పెంచారు కాని ఇంత వరక జీవో విడుదల చేయక పోవడం విచారకరమని తెలిపారు. కోడి గుడ్ల సమస్య చాలా జటిలమైందని, వారానికి మూడు గుడ్లు వడ్డిస్తూ ప్రభుత్వం ఐదు రూపాయల అందిస్తూ ఉంటే, మార్కెట్లో అది ఏడు రూపాయలుగా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కో గుడ్డు మీద రూ. 2 లు నష్టపోతున్నారని, కోడి గుడ్లకు పూర్తిగా ప్రభుత ్వం అందించాలని గ్యాస్‌లను సరఫరా చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా విద్యార్థులకు అందిస్తున్న మెస్ చార్జీలు సరిపోవడం లేనందున చార్జీలు పెంచాలని ఆయన తెలిపారు. డిసెంబర్ 26 న వంట కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ద్వారా వంటలు చేయాలని అన్నారు. జనవరి 3 న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా చేపట్టనున్నామని, అందరు పాల్గొనాలని ఆయన పిలుపునిచా ్చరు. జనవరి 18 న చలో హైదరాబాద్ ప్రోగ్రాం వేలాది మందితో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొనా ్నరు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామల రమ, గున్నాల రాజ కుమారి, మండలాల అధ్యక్ష కార్యదర్శులు పోరెడ్డి ప్రమీల, ఎం.డీ ఫర్వీణ, కురుసం సమ్మక్క, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# నియోజక వర్గ అభివృద్ధికి రూ. 60 కోట్లు విడుదల

## జిల్లా పర్యాటక రంగంకు నిధులు కేటాయించని కేంద్ర మంత్రి

## విభజన చట్టం ప్రకారం నిధులు మంజూరు చేయని కేంద్రం

## భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

సీఎం కేసీఆర్ చొరవతో భూపాలపల్లి నియోజక వర్గ అభివృద్ధికి రూ. 60 కోట్ల నిధులను మంజూరు చేయటం జరిగిందని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనేకమైన చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలు ఉండగా వాటి పునరుద్ధరణకు, అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని కోరుతూ తెలంగాణకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి వివరాలు సమర్పించినప్పటికి ఇప్పటి వరకు ఎటువంటి నిధులను విడుదల చేయలేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టాలకు అనుగుణంగా నిధులను కేటాయించకుండా దాటవేస్తున్నారని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటి అనేకమైనవి ఉండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ రాష్ట్రంను గణనీయంగా ఎంతో అభివృద్ధి చేస్తుండగా కొంత మంది పనిగట్టుకొని ఆరోపణలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక అరోపణలు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 60 కోట్లను విడుదల చేసిందని వెల్లడించారు. ఫ్లడ్ డామెజి కింద చెడిపోయిన రోడ్ల మరమ్మత్తు, సీసీ రోడ్ల కోసం రూ. 547.90 లక్షలు, బిటిఆర్ పనుల కోసం రూ. 1560.30 లక్షలు, ఎంఆర్ఆర్ పనుల కోసం రూ. 475.00 లక్షలు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనుల కింద రూ. 200.00 లక్షలు, మున్సిపల్ పనుల కోసం రూ. 583.00 లక్షలు, జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా రూ. 37.00 లక్షలు, టిఎస్ఎంఎస్ఐడిసి నిధులు రూ. 360.00 లక్షలు, రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ. 1175.00 లక్షలు, బస్తీబాట కార్యక్రమం కోసం రూ. 126.50 లక్షలు విడుదల చేయటం జరిగిందని వెల్లడించారు. చెల్పూర్ కేటిపిపి ఆధ్వర్యంలో దుబ్బపల్లి నిర్వాసితులకు పునరావాసం కల్పించటం కోసం 34 ఎకరాలను కేటాయించగా త్వరలో అన్ని మౌలిక సదూపాయాలను కల్పించి నిర్వాసితుల కుటుంబాలకు అందజేయటం జరుగుతుందని, అదే విధంగా సింగరేణి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కింద గడ్డిగాని పల్లి, ఫక్కీర్‌గడ్డ, కొండంపల్లి గ్రామాల నిర్వాసితుల కోసం పునరావాసం కల్పించటం కోసం అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని, త్వరలో ఆయా కుటుంబాలను తరలించే ప్రక్రియను వేగవంతం చేస్తామని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిదులు సెగ్గెం సిద్ధూ, కటకం జనార్ధన్, సిరుప అనిల్, నూనే రాజు, సజ్జనపు స్వామి, బద్ది సమ్మయ్య, బిబి చారి, కుర్మిల్ల శ్రీనివాస్, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, పింగిలి రవీందర్‌రెడ్డి, వెన్నంపల్లి క్రిష్ణమూర్తి, మేకల సంపత్, పిల్లలమర్రి నారాయణ, మేనం తిరుపతి, తిరుపతమ్మ, కుమార్‌రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గోన్నారు.




# క్రీస్తు బోధనలు అందరికి ఆచరణీయం

## తెలంగాణలో క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

## - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచమంతా అత్యంత ఘనంగా జరుపుకుంటున్నా సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరిని ప్రేమించి శాంతి మార్గంలో నడవాలి, సేభావంతో మెలగాలి అన్న క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు బాటలో నడిస్తే ఈ ప్రపంచంలో మోసాలు, పాపాలు ఉండవని యుద్ధాలకు ఆస్కారం లేదని అన్నారు. అన్ని మతాల సారం మానవత్వమే అని మ తాలకు దేవుడు ఒక్కడే అన్న యేసు క్రీస్తు ప్రభోదం మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తూ అన్ని మతాల ముఖ్య పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్ సోదర, సోదరిమ ణులకు నూతన బట్టలిచ్చి విందు ఇస్తున్న గొప్ప సంస్కృతిని నెలకొల్పిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. అంతేకాకుండా క్రిస్టియన్ మైనార్టీ సోదరుల ఆత్మగౌరవం పెంపొందించేలా వారికి 2 ఎకరాల స్థలంలో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవనం నిర్మించడానికి కూడా శంకుస్థాపన చేశారన్నారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులకు, ఆదునీకరణకు, మౌళిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు ఖర్చు పెట్టేందుకు అనుమతిలిచ్చిన ఏకైక ప్రభుత్వం కూడా తెలంగాణ అని తెలిపారు. క్రిస్టయన్ విద్యార్థులు నాణ్యమైన విద్య పొందేందుకు రెసిడెన్షియలన్ పాఠశాలల్లో అడ్మీషన్లు ఇస్తున్నారని, విదేశాల్లో విద్య అభ్యసించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ 20లక్షల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్ యువతకు ఉపాధి కల్పించుందుకు డ్రైవర్ ఎంఫవర్‌మెంట్ కింద 60 సబ్సిడితో కార్లను అందిస్తున్నారని, ఉపాధిశిక్షణ ఇస్తున్నారని, 10లక్షల వరకు సబ్సిడీ అందేలా బ్యాంకు లింకేజీతో రుణాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1718 మందికి 19 కోట్ల రూపాయాలను సబ్సిడిగా అందించిందన్నారు. జెరూసలేంకు వెళ్లే క్రిస్టియన్ భక్తులకు ప్రయాణ వసుతులు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ అన్నారు. టిఎస్‌ప్రైమ్ క్రింద క్రిస్యిన్ మైనార్టీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తున్నారని, ఐటి పారిశ్రామిక వేత్తల కోసం ఐటి పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోసారి క్రిస్టియన్ సోదర సోదరీమణలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా

*నడికూడ,ప్రభాతవార:*

నడికూడ మండలంలోని నడికూడ,రాయపర్తి, నార్లాపూర్,చర్లపల్లి, గ్రామాలలో చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు.ప్రత్యేక పార ్ధనలో నాల్గొని అనంతరం క్రిస్మస్ బట్టలు పంపిణీ చేశారు.అలాగే నడకూడ మండల ఎంపిపి మచ్చ అనసూర్య భర్త రవిందర్ మరియు చర్లపల్లి గ్రామ కమిటి అద్యక్షడు శీలం దేవెందర్ ఇటీవల అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వె ంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్‌లు,మండల ప్రజాప్రతినిదులు,పరకాల,నడికూడ మండల నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ కోచ్ లాస్యను అభినందించిన రాష్ట్ర మంత్రి

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

బీఎంఆర్ఎం ట్రస్ట్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర మహిళ కోచ్‌గా ఎంపికైన బుర్ర లాస్యను తెలంగాణ రాష్ట్ర అబ్కారీ, క్రీడా, పర్యాటక శాఖ



మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ సహకారంతో క్రికెట్ కోచ్‌గా ఐసిసి అకాడమి ఎడ్యుకేషన్ కోర్సులో లెవల్ 1 సర్టిఫికెట్ సాధించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బుర్ర లాస్య మహిళా కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోచ్‌గా ఎంపికైన లాస్యను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కోచ్‌గా ఎంపికైన బుర్ర లాస్యను భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా క్రికెట్ కోచ్‌గా ఎంపికైన బుర్ర లాస్య తల్లి బుర్ర సునిత జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారిగా పనిచేస్తుండగా, తండ్రీ బుర్ర రమేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

# వరంగల్ తూర్పులో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

## -యేసు క్రీస్తు భోదనలు అందరికీ ఆదర్శనీయం

## -ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పోరేటర్

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చ్‌లు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. తూర్పులోని సుమారు 20 చర్చ్‌లలో జరిగిన వేడుకలకు సంఘ కాపరులు, స్థానిక పెద్దలు, స్థానిక కార్పోరేటర్లు క్రిస్మస్ వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఇందులో భాగంగా పోచమ్మమైదాన్, దేశాయిపేట పెంథకోస్థ్ సీఎస్ఐ, ఆర్‌సీయం, గిర్మాజిపేట ఎల్‌రోయ్‌మినిస్ట్రీస్, ఫిలిదెల్ఫియా ప్రార్థన మందిరం, పలు డివిజన్లకు సంబంధించిన చర్చిలలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక కార్పోరేటర్‌లు అతిథులుగా హాజరై క్రిస్మస్ పండగ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం సంఘ కాపరుల సమక్షంలో కేక్‌లు కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ శాంతి, కరుణ, సేవాగుణం సహనం ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటి అందరికీ ఆదర్శనీయం, ఆచరణీయమన్నారు. యేసు దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, మానవత్వాన్ని చాటే యేసు క్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేసాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ క్రైస్తవ సోదరీమణులు పండుగ సంబురంగా జరుపుకోవాలని క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, చింతాకుల అనిల్, బాలిన సురేష్, భోగి సువర్ణ సురేష్, వస్కుల బాబు, బీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్, మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, గోరంట్ల మనోహర్, చర్చ్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

